RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్


ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | ISSUE: 243 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 29-3-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక :243 | ఎడిటర్: కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 29-3-2026 | పేజీలు : 8 | రూ: 2/-



## అమరావతి చట్టబద్ధతపై తీర్మానం..

# సభలో ప్రవేశపెట్టిన సీఎం

అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టిన చంద్రబాబు

ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో బిల్లు..

ఏపీకి ఒక శాశ్వత రాజధాని నిర్మాణం

అమరావతి కేవలం ఒక నగరం కాదు, ఆంధ్రుల ఆత్మగౌరవ చిహ్నం

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తీర్మానం చేసేందుకు రాష్ట్ర శాసనసభ శనివారం ప్రత్యేకంగా

తరువాయి 2లో..




# ప్రధాని పదవి పోతుందన్నారు..

## మోదీ చెప్పిన 'నోయిడా నమ్మకం' ఏంటీ?

## విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే



నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. "గతంలో ఉత్తర్ ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్ను కూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా

తరువాయి 2లో..

## బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై

# అమిత్ షా 'ఛార్జ్‌షీట్'

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. టీఎంసీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేంద్రమంత్రి అమిత్ షా 'ఛార్జ్‌షీట్' విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్ షీట్‌లో పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బెంగాల్‌లో అవినీతి,

తరువాయి 2లో..



## వైకాపా మళ్లీ రాదు..

# వచ్చినా ఏమీ చేయలేదు...

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా శాసనసభలో పవన్ మాట్లాడారు. "రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని,



అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం

జగన్ అమరావతిపై కక్ష కట్టారు

వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది?

రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించిన వైకాపా : పవన్ కల్యాణ్

## విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

# కీలక వ్యాఖ్యలు



తరువాయి 2లో..




## ఏమిటీ జలసంధి? ఎందుకింత ప్రాముఖ్యత?

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సాగిస్తున్న దిగ్బంధనంతో నౌకాయానం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభానికి ఇది కారణమైంది. ఇప్పుడు మరో జలసంధికి ముప్పు ముంచుకొచ్చింది. తమ ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించడమే ఇందుకు కారణం. ఆ నౌకామార్గమూ మూసుకుపోతే ప్రపంచానికి మరిన్ని

తరువాయి 2లో..

## ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

# అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా విధానం: లోకేశ్

### ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మణం

### హార్టీకల్చర్ ద్వారా రాయలసీమను అభివృద్ధి

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాజధాని అమరావతి వల్ల ఎంతో మంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇక్కడి భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక.. అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. "హార్టీకల్చర్ ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారు. ఉత్తరాంధ్రకు

తరువాయి 2లో..



## CHANGE OF NAME

I, MARTINA FERNANDES DHANUKA, ALIAS MARTINA DHANUKA,W/o SORABH DHANUKA, R/o PLOT NO-26, 3RD FLOOR, YOGESH TOWERS, C.B.M COMPOUND, NEAR PREMA HOSPITAL, VISAKHAPATNAM DISTRICT, ANDHRAPRADESH – 530003, hereby declare that my name has been recorded as MARTINA DHANUKA in my PNB MetLife India Insurance Policy No.21830795 , and as MARTINA FERNANDES DHANUKA in my Aadhaar Card No. 5241 2848 3644. I further declare that MARTINA DHANUKA and MARTINA FERNANDES DHANUKA refer to one and the same person—myself only. Henceforth, I shall be known as MARTINA FERNANDES DHANUKA ALIAS MARTINA DHANUKA for all purposes.

## ఎడిటోరియల్

# టీడీపీ నీడ కింద బతికేస్తున్న బీజేపీ..!

బిజెపి సీట్ల విషయానికి వస్తే ప్రస్తుతం పార్లమెంటుకు ముగ్గురు నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అసెంబ్లీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు .అయితే భవిష్యత్తు ఏంటి వచ్చే ఎన్నికల నాటికి సీట్లు పెరుగుతాయి అన్న చర్చ నడుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్న పరిస్థితిలో బిజెపి నాయకులు ఏ మేరకు పుంజుకోవాలి.. నాయకత్వం ఏ విధంగా ముందుకు సాగాలి.. అనే అంశాలు కీలకంగా మారాయి. ఈ రకంగా చూసుకున్నప్పుడు ప్రస్తుతం బిజెపి పరిస్థితి పైస్థాయిలో మాత్రమే నాయకులు కనిపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో జెండా మోసే వాళ్ళు గాని జెండా పట్టుకునే వాళ్ళు గాని కేవలం విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, అనంతపురం వంటి కొన్ని నగరాలకు మాత్రమే బిజెపి పరిమితమైంది. ఈ విషయం ఆ పార్టీ నాయకులకు కూడా తెలుసు. అయినా పుంజుకునే దిశగా ఎటువంటి అడుగులు పడడం లేదు. అయితే ప్రధానంగా కూటమిలో ఉన్నారు కాబట్టి.. కూటమి ధర్మానికి కట్టుబడి ఉన్నారా లేకపోతే నిజంగానే పార్టీని ముందుకు తీసుకు వెళ్లాలన్న ఆలోచన ఉన్నప్పటికీ దానికి సంబంధించిన కార్యాచరణ లేదన్న కారణంగా వెనక పెట్టారా అనేది చూడాలి. కొన్ని నగరాలకు మాత్రమే పరిమితమైన బిజెపి వచ్చే ఎన్నికల నాటికి మరిన్ని సీట్లు కావాలని పట్టు పడుతోంది. అంతేకాదు ఈసారి 30 నుంచి 40 స్థానాలు కావాలని కూడా కోరుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ వాస్తవం ఏంటంటే అసలు అన్ని సీట్లు ఇచ్చిన బిజెపి తరఫున పోటీ చేసేందుకు నాయకులు లేరన్నది వాస్తవం. ఈ వాస్తవాన్ని మరిచిపోయి సీట్ల కోసం పట్టుబడుతున్నారే తప్ప పార్టీని డెవలప్ చేయటం కానీ పార్టీ తరఫున బలమైన నాయకత్వాన్ని ఎంచుకోవడంలో కానీ నాయకులు దృష్టి పెట్టడం లేదు. ఇక రాష్ట్రంలో బిజెపి ఇప్పుడు మూడు వర్గాలుగా చీలిపోయిందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఒకటి రాష్ట్ర స్థాయి నాయకత్వానికి మద్దతు పలికే వర్గం. రెండు కేంద్రానికి మద్దతు పలికే వర్గం. మూడు తటస్థంగా ఉంటున్న వర్గం. ఇలా మూడు వర్గాలుగా బిజెపిలో నాయకులు కూటములు కట్టారన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా పార్టీని డెవలప్ చేయాలన్న పరిస్థితి నుంచి వర్గ పోరుదిశగా బిజెపి అడుగులు వేస్తోంది అన్నది వాస్తవం. కానీ సీట్ల విషయానికి వచ్చేసరికి మాత్రం తమకు భారీ సంఖ్యలో సీట్ల కేటాయింపు కావాలని కోరుతుంది. మరి ఇదేమి లాజిక్కు ఏ విధంగా ముందుకు వెళ్తారు అనేది చూడాలి. గత ఎన్నికల్లో బిజెపికి ఇచ్చిన స్థానాల్లో కేవలం టిడిపి మద్దతు కారణంగానే విజయం సాధించారన్నది వాస్తవం. కాబట్టి ఇదే పంథాను ఎంచుకుంటారా లేకపోతే పార్టీ పరంగా వాళ్ళు ఏమైనా డెవలప్ అవుతారా అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# అమరావతి చట్టబద్ధతపై తీర్మానం..

# సభలో ప్రవేశపెట్టిన సీఎం

సమావేశమైంది. ఉదయం సభ ప్రారంభం కాగానే.. తీర్మానాన్ని సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని ఆమోదించాక కేంద్రానికి పంపనున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ఏపీకి శాశ్వత రాజధాని నిర్మాణం అవసరమని సీఎం చంద్రబాబు సంకల్పించారని చెప్పారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిర్ణయాలు మారకూడదన్నారు. అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై సభలో చర్చ కొనసాగుతోంది. "గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రాన్ని రెండుగా విభజించారు. విడిపోయాక రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. 2015 జనవరి 1న ల్యాండ్ పూలింగ్‌కు నోటిఫికేషన్ ఇచ్చాం. ఫిబ్రవరి నాటికి 34,400 ఎకరాలను 29 వేల మంది రైతులు ఇచ్చారు. వైకాపా నాయకులు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా రైతులు ఎక్కడా తలొగ్గలేదు" అని మంత్రి నారాయణ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.." 2014లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు తెదేపాను గెలిపించారు. విభజన నష్టాన్ని పూరించాలంటే చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందని ప్రజలు నమ్మారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పని చేశారు" అని అన్నారు.

"ఒక ప్రాంతం కోసం కాదు.. రాష్ట్ర ప్రజలందరి కోసమే ఈ రాజధాని నిర్మాణం. వైకాపా చేసిన మూడు రాజధానుల కుట్రను జనసేన తరఫున వ్యతిరేకించాం. రైతులకు కౌలు ఇవ్వకుండా గత వైకాపా ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. పవన్ కల్యాణ్ రాజధానికి వస్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారు. రైతులను పరామర్శించకుండా ఆపి ఇబ్బంది పెట్టారు. అమరావతి.. రాష్ట్ర ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయం" **- మంత్రి నాదెండ్ల మనోహర్**

"రాజధాని విషయంలో మనం మొదటి నుంచి ఇబ్బందులు పడుతున్నాం. చంద్రబాబు, పవన్ నాయకత్వంలో కేంద్ర సహకారంతో ఏపీ అభివృద్ధి జరుగుతోంది. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం గౌరవించలేని ప్రతిపక్షం ఇక్కడ ఉంది. అమరావతిని రాజధానిగా అంగీకరించి.. ఆ తర్వాత మాట మార్చిన చరిత్ర గత పాలకులది. చరిత్రలో ఎక్కడా రైతులు ఇంత భారీ స్థాయిలో భూములు ఇచ్చింది లేదు" **- కొణతాల రామకృష్ణ**

"చాలా మంది వ్యతిరేకించినా రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో శివరామకృష్ణ కమిటీ సూచనలు చేసింది. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని గట్టిగా నమ్ముతున్నా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అమరావతి కేంద్రంగా మారుతుందని విశ్వసిస్తున్నా" **- సుజనా చౌదరి**

# వైకాపా మళ్లీ రాదు..

# వచ్చినా ఏమీ చేయలేదు...

సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్రా వేరు అనే భావన నాకు లేదు.. తెలుగునేల అనే భావన ఉండేది. ఏపీపై ఉన్న గౌరవం వల్లే.. 2014లో చంద్రబాబుకు మద్దతిచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు. వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలి. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు..దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడు" అని పవన్ అన్నారు.

# మాండెబ్‌పై ప్రపంచానికి లబ్‌డబ్!

కష్టాలు తప్పవు.

ఏమిటీ జలసంధి?

అరేబియా ద్వీపకల్పానికి పశ్చిమాన మరో జలమార్గమే బాబ్ అల్ మాండెబ్ జలసంధి. అరబిక్ భాషలో బాబ్ అల్ మాండెబ్ అంటే 'కన్నీటి ద్వారం' లేదా 'విషాద ద్వారం' అని అర్థం. అక్కడ ప్రతికూల పరిస్థితుల కారణంగా అనేక నౌకలు ప్రమాదానికి లోనయ్యాయి. అందువల్లే ఈ మార్గానికి ఆ పేరు వచ్చింది. 1869లో సూయజ్ కాలువను తెరిచాక మాండెబ్ జలసంధికి ప్రాముఖ్యత పెరిగింది. ఇది మధ్యధరా సముద్రం, హిందుమహాసముద్రానికి మధ్య కీలక లంకెగా మారింది.

**ఎందుకింత ప్రాముఖ్యత?**

మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు 30 మీటర్లు మాత్రమే.

**ఎంత చమురు పయనిస్తోంది..**

ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యంలో 10-12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ప్రధానమైన మార్కెట్ల మధ్య ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ), తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా.

**హూతీల నీడ**

తన అజమాయిషీలో పనిచేసే హూతీలను ఇప్పటికే మాండెబ్ మార్గంలో ఇరాన్ మోహరించింది. యెమెన్‌లోని ఈ ముఠా.. ఎర్ర సముద్ర తీరంలోని కొన్ని భాగాలను నియంత్రిస్తోంది. సముద్రంలోని లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యం ఈ ముఠాకు ఉంది. 2023 అక్టోబరు 7న గాజా యుద్ధం చెలరేగాక.. పాలస్తీనావాసులకు సంఘీభావంగా హూతీలు రంగంలోకి దిగారు. ఇరాన్, చైనాలు అందించిన డ్రోన్లు, నౌకా విధ్వంసక క్షిపణులు, విస్ఫోటక బోట్లతో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో ప్రధాన నౌకాయాన కంపెనీలు వేరే మార్గంలో పయనించాల్సి వచ్చింది. 2 నెలల కాలంలో 134 నౌకలపై దాడి చేశారు. ఫలితంగా ఎర్ర సముద్ర వర్తక నడవాలో అంతర్జాతీయ వాణిజ్యం 60 శాతానికిపైగా తగ్గింది. ఇందులో చాలావరకూ పశ్చిమ దేశాలతో ముడిపడినవే. నాలుగు నౌకలు మునిగిపోయాయి.

**జలసంధిని అడ్డుకుంటే..**

మాండెబ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధిస్తే సరకు రవాణా నౌకలు ఆఫ్రికాలోని దక్షిణ భాగం నుంచి పయనించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రయాణ సమయంతోపాటు ఖర్చులూ పెరుగుతాయి. ఇది అంతిమంగా చమురు ధరల పెరుగుదలకు, ఇంధన మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీయవచ్చు. అయితే ఈ జలసంధి దిగ్బంధనానికి ప్రయత్నిస్తే అమెరికా గట్టిగా ప్రతిఘటించవచ్చు. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అగ్రరాజ్యానికి భారీ సైనిక స్థావరం ఉంది.

## మొదటి పేజీ తరువాయి

# ప్రధాని పదవి పోతుందన్నారు..

వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచింది" అని మోదీ పేర్కొన్నారు. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-దిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ ఫ్లైవేను నోయిడా నుంచి కాకుండా దిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ (శ్రీస్త్రఱ ాూసఱ్ఖుఱఅష్ట్ర) మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు.

# బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై

# అమిత్ షా 'ఛార్జ్‌షీట్'

బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని..శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. టీఎంసీ ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల సిలిగుడి కారిడార్ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆరోపించారు. గతంలో అస్సాంలోనూ చొరబాటుదారులు ప్రవేశించేవారని.. భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్కడ చొరబాట్లు ఆగిపోయాయని అమిత్ షా అన్నారు. ప్రస్తుతం కేవలం బెంగాల్ నుంచే భారత్‌లోకి చొరబాటుదారులు ప్రవేశిస్తున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు ఇది ఆందోళనకరంగా మారిందన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించట్లేదని ఆరోపించారు. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోకపోవడం వల్ల వారు నకిలీ పత్రాలతో బెంగాల్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకి వస్తున్నారన్నారు. వారిని అడ్డుకోవడానికి బదులుగా చొరబాటుదారుల ఓట్లు పోతాయనే భయంతో మమత 'సర్' ప్రక్రియపై, ఎన్నికల కమిషన్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బెంగాల్‌లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చొరబాట్లను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటామని..సరిహద్దు కంచె వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ కీలక వ్యాఖ్యలు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్**

విశాఖ ఉక్కు కర్మాగారం (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ - ఆర్ఐఎన్ఎల్)పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గానీ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)లో విలీనం గానీ చేసే పరిస్థితులు ఉత్పన్నం కావని స్పష్టం చేసింది. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఈ మేరకు శుక్రవారం రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ సమాధానమిచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ఆలోచన ఉందా అని సుబ్బారెడ్డి ప్రశ్నించగా, ఆ దిశగా ఎలాంటి పరిస్థితులు తలెత్తవని మంత్రి తేల్చి చెప్పారు. కొన్ని కార్యకలాపాల కోసం బయటి ఏజెన్సీల నుంచి సహాయం తీసుకోవడం సాధారణమేనని, దేశంలోని ఇతర ప్రభుత్వ రంగ ఉక్కు కర్మాగారాల్లోనూ ఇదే విధానం ఉందని వివరించారు. ఇది దశలవారీగా ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం కిందకి రాదని పేర్కొన్నారు. ఆర్ఐఎన్ఎల్ ఆస్తులన్నింటినీ ఆ సంస్థ శాశ్వత ఉద్యోగులే నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో చాలాకాలంగా ఉద్యోగులు, రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో, వైజాగ్ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుపై కేంద్ర మంత్రి చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రజల కష్టాలను గుర్తిస్తాం... సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**రూ.40 లక్షల నిధులతో అత్తూరు డ్రైన్....పూడిక తీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**పూడికతీత పనులతో....గ్రామాల్లో ముంపు నివారణ.**

**కూటమి ప్రభుత్వం వచ్చే నాటికి... అద్వాన స్థితిలో డ్రైనేజీలు,కాలువలు**

**వారి దోపిడీకి... ప్రజలు,రైతులు ఎంతో నష్టపోయారు**

**మేజర్ డ్రైన్లు, కాలువల అభివృద్ధికి చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తున్నాయి.**




**నందివాడ (సిటిజన్ టైమ్స్) మార్చి 28**

ప్రజల విశ్వాసానికి కూటమిపాలన నిదర్శనం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి, వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న అన్నారు. నందివాడ మండలంలోని అత్తూరు యూటీ మీడియం డ్రైన్ లో పూడిక తీత పనులు ప్రారంభమయ్యాయి. రూ.40 లక్షల నిధులతో చేపట్టిన పనులను పెద లింగాల గ్రామం వద్ద గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. డ్రైన్ లో పూడిక తీయకపోవడం వల్ల వరదలు వచ్చినప్పుడు జరుగుతున్న నష్టాన్ని ప్రజల ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... నేడు డ్రైన్ లో పూడికతీత పనుల వల్ల నందివాడ మండలంలోని అత్యధిక గ్రామాల్లో వరద ముంపు తగ్గుతుందన్నారు. తుఫాన్లు వచ్చిన, వరదలు వచ్చిన గ్రామాలు సురక్షితంగా ఉంటాయని, ప్రజలతో పాటు ఆక్వా రైతులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా కూటమి వచ్చేనాటికి కాలువలు, డ్రైన్లు అద్వాన్న స్థితిలో ఉన్నాయన్నారు. వారి ధన దాహానికి రైతులు, ప్రజలు ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమిపాలనలో నియోజకవర్గంలోని మేజర్ డ్రైన్లు, పంట కాలవల్లో సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు ఏసుపాదం, కమలయ్య, సాల్మన్ రాజ్, సింగవరపు ప్రభాకర్, మద్దలి ఇస్సాకు, ఉమామహేశ్వరరావు, నరేష్,రాంబాబు, సతీష్, రమణ, గ్రామ నాయకులు తాతినేని మురళి, కలపాల వీరభద్రరావు, ఖడ్గ రామారావు, గండికోట నరసింహారావు, దిలీప్, రాంబాబు, కుంటం రాజు, అధికారులు ఈ ఈ డ్రైనేజ్ కిరణ్ బాబు, డి ఈ డ్రైనేజ్ నాగేంద్రబాబు, ఏ ఈ ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

# కువైట్‌లో టిడిపి రక్తదాన శిబిరానికి భారీ స్పందన...

# కార్యకర్తల సేవాభావాన్ని కొనియాడిన పల్లా

ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరగనున్న టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

ఎన్టీఆర్ ఆశయాలకు ప్రపంచవ్యాప్త గౌరవం -టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు







**విశాఖపట్నం , సిటిజన్ టైమ్స్, మార్చి 28:**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కువైట్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి లభించిన విశేష స్పందనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. సేవాభావంతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం పార్టీ విలువలకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గల్ఫ్ ఎంపవర్‌మెంట్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకరరావుని, ఎన్నారై టిడిపి సెల్ మరియు ఏపీ ఎన్నార్టీ ప్రెసిడెంట్ రవి వేమూరు, ఎన్నారై టిడిపి సెల్ సెంట్రల్ ఆఫీస్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ మరియు ఎన్నారై టిడిపి గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయమే లక్ష్యంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడనున్నట్లు తెలిపారు. అమెరికా నుండి ఆస్ట్రేలియా వరకు సుమారు 90 దేశాల్లో ఈ వేడుకలు జరుగుతుండగా, అమెరికాలో 25 పట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ గల్ఫ్ దేశాల్లో, అలాగే యూరప్ దేశాలు, యూకే, సింగపూర్, మలేషియా, ఆఫ్రికా ఖండంలోని పలు దేశాలు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో కూడా టిడిపి శ్రేణులు ఉత్సాహంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ ఆశయాలను విశ్వవ్యాప్తంగా చాటుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొంటూ, ఇది పార్టీ విస్తృతి, విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఎన్టీఆర్ ప్రతిష్టించిన ఆత్మగౌరవ భావజాలం నేడు దేశ విదేశాల్లో బలంగా పాతుకుపోయిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుండగా, యువ నాయకత్వాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్తున్న మంత్రి నారా లోకేష్ కృషి టిడిపికి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తోందని పల్లా పేర్కొన్నారు. అనుభవం--యువశక్తి కలయికతో పార్టీ భవిష్యత్తు మరింత శక్తివంతంగా రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## కలెక్టరేట్లో పుట్టపర్తి

## నారాయణాచార్యుల జయంతి వేడుకలు

నివాళులర్పించిన డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఇతర అధికారులు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 28**
విశాఖపట్నం కలెక్టరేట్‌లో శనివారం ప్రముఖ సాహితీవేత్త, వాగ్మీ పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి, ఇతర సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు విశిష్టతను గుర్తు చేశారు. వాగ్మీగా విశేష ఖ్యాతి పొందిన ఆయన, చిన్ననాటి నుంచే విద్యాభ్యాసంలో ప్రతిభ కనబరిచి సంస్కృతం, తెలుగు భాషలపై అసాధారణ పట్టు సాధించారన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇతిహాసాలపై లోతైన అధ్యయనం చేసి, వాటి సారాన్ని సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన రచనలు భక్తి, ధర్మం, నైతిక విలువలు, భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఉంటాయని, కవిత్వం, వ్యాసరచన, అనువాద రంగాలలో విశిష్ట కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించడం ద్వారా సాధారణ ప్రజలకు చేరువ చేసినందుకు ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమూల్యమని, ఆయన జీవితం జ్ఞానసాధన, సాహిత్య సేవ, ఆధ్యాత్మిక ప్రచారానికి అంకితమైందని కొనియాడారు.

## ఈవీఎం గోదాముల వద్ద

## పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

రాజకీయ పార్టీల నేతలతో కలిసి గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 28**
ఈవీఎం గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను శనివారం ఉదయం వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో గోదాముల వద్ద భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి అమర్చిన సీల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం తాళాలు తీసి గోదాముల లోపలి భాగాన్ని కూడా పరిశీలించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీ సందర్భంగా లాగ్‌బుక్‌లో సంతకం చేసి, దాని నిర్వహణపై ప్రత్యేకంగా ఆరా తీశారు. పార్లమెంట్, అసెంబ్లీ వారీగా భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భాజపా నుంచి పరశురామ రాజుతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక రెవెన్యూ అధికారులు, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దొంతి కుర్రులో

## జనసేన సభ్యత్వ ఉద్యమి

**కాట్రేనికోన సిటిజన్ టైమ్స్ మార్చి 28**
ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం దొంతుకూర్రు గ్రామం నందు శెట్టిబలిజ కులస్తులు సభ్యత్వ ఉద్యమి గ్రామ గ్రామం గడప గడపకు శ్రీ మాన్ కమిటీ సభ్యులు కల్వకొలను తాతాజీ వాసంశెట్టి కుమార్ ఆకుల ప్రవీణ్ పాల్గొని అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఏఎంసీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ , హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ బద్రి రామా , ముత్యాల జయలక్ష్మి , గుద్దటి జమ్మి,గుద్దటి విజయ్, దూలం స్వామి , నూకల నాయుడు ,అయ్యల రమేష్ ,చింతం ఉమామహేశ్వరరావు, సలాది రాజా నియోజవర్గ జనసేన కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.



## టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 47 వినతులు

-జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర్ రావు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 28**
ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ , అమరావతి ఆదేశాల మేరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక " టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్" కార్యక్రమము తేది 28.03.2026 (శనివారం) న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం హాలు లో డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అడిషనల్ డైరెక్టర్ జి.వి.జి.ఎస్.వి. ప్రసాద్, రీజినల్ డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ చామంతి , జీవీఎంసీ డిసిపిలు, ఏసీపీలతో కలిసి నిర్వహించడం జరిగిందని చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు తెలిపారు. ఈ ప్రత్యేక " టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్" కార్యక్రమము లో 47 వినతులు స్వీకరించడమైనదని సి సి పి పేర్కొన్నారు. భవన నిర్మాణాల మంజూరు , ఎల్ఆర్ఎస్ , టిడిఆర్ల సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అడిషనల్ డైరెక్టర్ జి.వి.జి.ఎస్.వి. ప్రసాద్, రీజినల్ డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ చామంతి మాట్లాడుతూ ఆయా వినతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా పలు సూచనలను జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారన్నారు. నేడు టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు వచ్చిన 47 వినతులలో ఏపీడీపీమ్స్ భవన నిర్మాణాల మంజూరుకు సంబంధించిన 6 దరఖాస్తులు సకాలములో పరిష్కరించబడినవని , భవన నిర్మాణాల అనుమతులు , ల్యాండ్ రెగ్యులరైజేషన్ , టిడిఆర్ విడుదలలకు సంబంధించిన వినతుల పై నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణను అడిగి తెలుసుకొని ఆ యా అర్జీలను తక్షణమే పరిష్కారమయ్యేలా తగు చర్యలు చేపట్టాలని అడిషనల్ డైరెక్టర్ , రీజినల్ డైరెక్టర్ సిటీ ప్లానర్లకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు, ఉద్యోగులకు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్లు హరిదాస్, వెంకటేశ్వరరావు, మధుసూదన్ రావు, ఏసీపీలు, టి పి ఒ లు, టి పి బి ఒ లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్

# వినియోగానికి దూరంగా ఉందాం

పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్రలో కార్యక్రమం, పాల్గొన్న జేసీ, అధికారులు





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 28 :**
సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, రీయూజ్-రీ-సైకిల్ పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వ్యర్థాలను తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడవచ్చని ఆయన అన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వ్యర్థాల వర్గీకరణ (సెగ్రిగేషన్)పై ప్రజల్లో మరింత అవగాహన అవసరమని పేర్కొన్నారు. డ్రై, వెట్ వ్యర్థాల వేర్పాటు గురించి అవగాహన ఉన్నప్పటికీ, ఇటీవల పెరుగుతున్న ఈ-వేస్ట్ నిర్వహణపై స్పష్టత తక్కువగా ఉందని చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ-వేస్ట్ పరిమాణం కూడా అధికమవుతోందని, వాటిని ప్రత్యేక బిన్లలో వేయాలని సూచించారు. ఈ-వేస్ట్‌ను సక్రమంగా నిర్వహించడం ద్వారా ప్రమాదకర రసాయనాల వల్ల భూమి, నీటి కాలుష్యం కలగకుండా నివారించవచ్చని వివరించారు. ఈ దిశగా కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక ఈ-వేస్ట్ బిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి మాట్లాడుతూ శానిటేషన్ కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శుభ్రపరిచే సమయంలో మాస్కులు, గ్లౌజులు వంటి రక్షణ పరికరాలు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. రక్షణ చర్యలు పాటించకపోతే భవిష్యత్తులో ఆక్యుపేషనల్ హజార్డ్స్‌కు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు చురుకుగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు. కలెక్టరేట్ ఏవో బీవీ రాణి, జీవీఎంసీ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ కు

## రూ.34 లక్షలు హెచ్పీసీఎల్ వితరణ

ఎంపీ గొల్ల బాబురావు సమక్షంలో అంగీకార పత్రం



విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 28
అంబేద్కర్ భవనానికి హెచ్పీసీఎల్ సంస్థ 34 లక్షలు విరాళాన్ని ప్రకటించింది. ఈ భవనం ప్రాంగణంలో విద్యార్థు,లు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ నేతృత్వంలో శనివారం భవనంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు సమక్షంలో హెచ్పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కృష్ణన్, సీజీఎం సుమన్, అధికారులు కిరణ్ కుమార్ ,కాళీ అంగీకారి పత్రాన్ని భవనం అధ్యక్ష కార్యదర్శులు బి కళ్యాణ్ రావు, జేవి ప్రభాకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గొల్ల బాబురావు మాట్లాడుతూ ఇటీవల హెచ్పిసిఎల్ సందర్శించిన సందర్భంగా హెచ్పిసిఎల్ సి ఎస్ ఆర్ నిధులు కింద విరాళం ఇచ్చేందుకు అంగీకరించినట్టు చెప్పారు. ఈ నిధులను విద్యార్థులకు నూతన భవనం, అదేవిధంగా ఇతర మరమ్మతులు మౌళిక వసతుల కోసం వినియోగిస్తారు అన్నారు. ఇదే విధంగా మిగతా కంపెనీలు కూడా సి ఎస్ ఆర్ నిధులను ఇచ్చి భవనం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కృష్ణని మాట్లాడుతూ హెచ్పీసీఎల్ ను 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేసే విధంగా విస్తరించినట్లు చెప్పారు. గతంలో కూడా తాము అంబేద్కర్ భవన్ కు సిఎస్సార్ నిధులు కేటాయించామని ,వాటితో ప్రత్యేకంగా లైబ్రరీ నిర్మించినట్లు చెప్పారు. దళిత పేద వర్గాలకు సేవలు అందించేందుకు హెచ్పిసిఎల్ మేనేజ్మెంట్ అంగీకరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమొరీ సొసైటీ కార్యవర్గం గారా సత్యనారాయణ , అలమండ ప్రసాద్, గౌతమ్ బాబు ,తాడి కాంతారావు, కణితి సాదు బి అప్పారావు ,ఆకుల జైఆంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ సెక్యూరిటీ సూపర్

## వైజర్ కు రవితేజ పరామర్శ



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 28**
సింహాచలం కొండపైన దాడికి గురై చికిత్స పొందుతున్న సెక్యూరిటీ సూపర్ వైజర్ పిన్నింటి లక్ష్మణరావును టీడీపీ యువ నాయకుడు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ శనివారం పరామర్శించారు. అడవివరం గ్రామానికి చెందిన లక్ష్మణరావు కొండపైన విధుల్లో ఉండగా అదే సెక్యూరిటీ సంస్థలో పని చేస్తున్న కొందరు గార్డులు గురువారం దాడి చేసి గాయపరిచిన విషయం విదితమే. బెహరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు రవితేజ చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని గోపాలపట్నం సీఐ లంక సన్యాసినాయుడికి సూచించారు. దాడి చేసిన వారిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు. లక్ష్మణరావు కుటుంబానికి వైద్య ఖర్చులు భరించే ఆర్థిక శక్తి లేని కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందించాలని మాజీ కార్పొరేటర్ పీవీ నరసింహం కోరగా రవితేజ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 98 వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ పై అవగాహన
# అమలాపురం కమిషనర్ నిర్మల్ కుమార్





**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 28**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన “స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమములో భాగంగా అమలాపురం పురపాలక సంఘం పరిధిలోని వడ్డిగూడెంలో ఉన్న శ్రీ వాగ్దేవి ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు “జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్” ( చెత్త రహిత సంస్థలు )అనే ఇతివృత్తంతో విద్యార్థులకు ,పట్టణ ప్రజలకు స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాలు, విద్యా సంస్థలు, హాస్పిటల్స్ ,ఇతర సంస్థలు అన్ని వ్యర్థాల నిర్వహణను సక్రమంగా నిర్వహించి, వ్యర్థ రహిత సంస్థలుగా మార్పు చెందాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లు నిషేధించాలని సూచించారు. శ్రీవాగ్దేవి విద్యార్థులు ప్రదర్శించిన వేస్ట్ టూ ఆర్ట్ స్టాల్స్ ను కమిషనర్ పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు ,ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. తర్వాత అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ కె. వి. వి. సత్యనారాయణ,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ జిల్లా ఇంచార్జి రోహిత్ విద్యానంద్, శ్రీ వాగ్దేవి స్కూల్ డైరెక్టర్ పరసా శ్రీ రామ మూర్తి,ప్రిన్సిపాల్ సిస్టీ శ్రీరామ చంద్ర మూర్తి, మున్సిపల్ సిబ్బంది, స్వర్ణ వార్డ్ ల కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్**



**జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 సిటిజన్ టైమ్స్**

అన్నమయ్య మదనపల్లి జిల్లా బి కొత్తకోట లో మెడ శివప్రసాద్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 82,400 చెక్కును బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అందించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో అనారోగ్య కారణంగా పేదవారు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న వారు, అప్పులు చేసి మరీ హాస్పిటల్ కు ఖర్చు చేసినందున అందుకు సంబంధించిన బిల్లులన్నియు తీసుకొని సీఎం సహాయ నిధికి అప్లై చేసిన ఎడల సీఎం సహాయ నిధి నుండి వారికి తగిన సహాయం అందిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అనారోగ్య పరిస్థితులలో చికిత్స పొందిన వారికి వెంటనే సహాయ కార్యక్రమాలు చేపట్ట వలెనని ఆదేశించినందున బి కొత్తకోట నివాసి శివప్రసాద్ కు ఆరోగ్యం సరిగా లేక తమిళనాడులో గల వేలూరు సీఎం సి ఆసుపత్రి లో చికిత్స పొందిఉన్నారు.సదరు శివప్రసాద్ సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్నందున సీఎం సహాయ నిధి నుండి వచ్చిన మొత్తమును వారి స్వగృహములో శివ ప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ ర్యాలీ పాఠశాల రమణారెడ్డి మండల అధ్యక్షులు ముకుంద బాబు తెదేపా సీనియర్ నాయకులు గోరింట్ల రమేష్, రాము,బీజేవైఎం కార్తీక్,మురళి, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో మంత్రి సుభాష్ భేటీ



**అమరావతి, సిటిజన్ టైమ్స్, మార్చి 28:**

సచివాలయం లోని అసెంబ్లీ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భేటీ అయ్యారు. సచివాలయంలోని అసెంబ్లీ హాల్లో ఈ భేటీ జరిగింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం, భద్రత, కార్మిక శాఖకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై మంత్రి సుభాష్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. రాష్ట్రంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అలాగే రామచంద్రాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలను కూడా మంత్రి సుభాష్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై డిప్యూటీ సీఎం వివరించారు. నియోజవర్గంలో రోడ్ల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. కార్మిక శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి సుభాష్ తెలిపారు.

## టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**- గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయివరకు ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కార్యకర్తలకు జీవీ పిలుపు.**

**వినుకొండ:( సిటిజన్ టైమ్స్ ): మర్చి 28**



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఉదయం 8 నుండి 9 గంటల మధ్య ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, మహానేత ఎన్టీఆర్ విగ్రహం లేదా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాల అనంతరం వినుకొండ పట్టణ టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలో జరిగే వేడుకల్లో కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని చీఫ్ విప్ జీ వీ ఆంజనేయులు పిలుపు నిచ్చారు.

# వెలగపూడికి మంత్రి పదవి దక్కేనా..?

**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్ ఎడిటర్ :**



విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణ బాబు కి మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు పోటీ చేసిన నాలుగు సార్లు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ తో గెలుపొందారు. విశాఖలో ఓటమి లేని నాయకుడిగా రాష్ట్రస్థాయిలో ప్రజాదారణ పొందారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ లో ఈసారైనా వెలగపూడి కి మంత్రి పదవి వస్తుందని ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు,ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వెలగపూడి రామకృష్ణ బాబు సీనియర్ ఎన్టీఆర్ అభిమానిగా విశాఖ నగరంలో గత 20 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. సినీ హీరో బాలకృష్ణ కి మంచి మిత్రుడు. అలాగే అధిష్టానం కూడా ఆయనకి వరుసగా నాలుగు సార్లు టికెట్లు ఇచ్చి ఆయన గెలుపుకు సహకరిస్తూనే వచ్చింది. నారా లోకేష్ కూడా పలు సందర్భాల్లో నాకు నచ్చిన మాస్ లీడర్ వెలగపూడి గారని చెప్పడం కూడా జరిగింది. ఈ పరిణామాలని చూస్తే ఈసారి వెలగపూడి కి మంత్రి పదవి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆఫ్ ద రికార్డ్ అమరావతిలోని పార్టీ పెద్దలు చర్చించడం జరుగుతుంది. రామకృష్ణ బాబుకి మంత్రి పదవి అవకాశాలు మెండుగా ఉన్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. చూడాలి ఈసారైనా వెలగపూడి కి మంత్రి పదవి దక్కుతుందా లేదా?

# డాక్యుమెంటరీ మరియు పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు

**తాడేపల్లి (సిటిజన్ టైమ్స్) మార్చి 28**



గిద్దలూరు నియోజకవర్గం, రాచర్ల మండలం, పుల్లల చెరువు గ్రామంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలిసిన నెమలిగండ్ల రంగనాయక స్వామి వారి ఆలయంలో నిర్వహించబడనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ చరిత్ర మరియు విశిష్టతను ప్రతిబింబించే డాక్యుమెంటరీని మరియు పోస్టర్ ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేడు తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలిసిన నెమలిగండ్ల రంగనాయక స్వామి ఆలయం ఆధ్యాత్మికంగా అత్యంత విశిష్ట స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. స్వయంభుగా వెలసిన ఈ స్వామివారు భక్తులకు విశేషమైన అనుగ్రహాన్ని ప్రసాదిస్తారని, ముఖ్యంగా ఈ ఆలయం ప్రతి శనివారం మాత్రమే భక్తులకు దర్శనమిచ్చే ప్రత్యేకత కలిగిన క్షేత్రమని తెలిపారు. ఆలయ చరిత్ర ఎంతో పురాతనమై భక్తులకు ఆధ్యాత్మిక ప్రేరణనిచ్చేదిగా ఉందన్నారు. ఈ డాక్యుమెంటరీ ద్వారా ఆలయ వైభవం, సంప్రదాయాలు, విశేషాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతాయని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 5 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2న అంకురార్పణ మరియు ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, అదే రోజు రాత్రి శేషవాహనంపై స్వామివారి ఊరేగింపు జరుగుతుందని వెల్లడించారు. ఏప్రిల్ 3 మరియు 4 తేదీలలో స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఏప్రిల్ 4న తెప్పోత్సవం మరియు సాయంత్రం రథోత్సవం వైభవంగా జరుగుతాయని, ఏప్రిల్ 5న చక్రస్నానం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య , ఒంగోలు జిల్లా దేవాదాయ శాఖ అధికారి పానకాల రావు, ఇతర అధికారులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిటి విషయంలో మీరు చేసిన సాయాన్ని ఎప్పటికీ మరువలేం

## అన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు (సిటిజన్ టైమ్స్) మార్చి 28**

ఆర్డిటి సంస్థ విషయంలో మీరు చేసిన సాయాన్ని అనంతపురం జిల్లా ప్రజలు ఎప్పటికీ మరువలేరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిపై తీర్మానం కోసం శనివారం జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నేపథ్యంలో జిల్లా మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరిటాల సునీత ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఆయనకు శాలువాలతో సన్మానం చేశారు. ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోవడం వల్ల జిల్లాలో జరిగిన పరిణామాల గురించి వారు ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లా ప్రజలతో పాటు తాము కూడా ఈ విషయంలో చాలా ఆందోళన చెందామన్నారు. కానీ మీతో పాటు మంత్రి నారా లోకేష్ పై మాకు గట్టి నమ్మకం ఉందని.. అందుకే ధైర్యంగా ఉన్నట్లు చెప్పారు. ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయ్యే విధంగా మీరు చూపిన చొరవ పై జిల్లా ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ విషయంలో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఆయన జిల్లా ప్రజలకు మొదటి నుంచి మనం హామీ ఇచ్చామని... ఖచ్చితంగా నెరవేర్చడం మన బాధ్యత అనే విధంగా స్పందించారన్నారు. భవిష్యత్తులో కూడా ఆర్డిటికీ మరింత సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి ఉంటాయనే విషయాన్ని ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## చెయ్యేరులో త్రీ వన్ కమిటీ జనసేన సభ్యత్వం పై అవగాహన

**కాట్రేనికోన సిటిజన్ టైమ్స్ మార్చ్ 28**

ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రానికోన మండలం చెయ్యేరు గ్రామం నందు సభ్యత్వ ఉద్యమి గ్రామ గ్రామం గడప గడపకు త్రీ మాన్ కమిటీ సభ్యులు కల్వకొలను తాతాజీ , వాసంశెట్టి కుమార్, ఆకుల ప్రవీణ్ పాల్గొని సభ్యత్వ నమోదుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుద్దటి జమ్మి , గుద్దటి విజయ్ , హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ బద్రి రామా , ముత్యాల జయలక్ష్మి , గాలిదేవర బుల్లి , మద్దింశెట్టి పురుషోత్తం ,దూలం స్వామి ,నూకల నాయుడు , అయ్యల రమేష్ , చింతం ఉమామహేశ్వరరావు, సలాది రాజా ,నియోజవర్గ జనసేన కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.



## మెగా పవర్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలు...








**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 27**

సఖినేటిపల్లి మల్కిపురం మండలాల చిరు పవన్ చరణ్ సేవాసమితి ఆధ్వర్యంలో ఈరోజు మెగా పవర్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు శుభ సందర్భంగా అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం లో రాంచరణ్ ఉపాసన పేరు మీదగా హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాంచరణ్ పేరు న రాజోలు మనోవికాస కేంద్రంలో భోజనాలు ఏర్పాటు చేసినారు. అంతర్వేదిలో కేక్ కటింగ్, అక్కడ ఉన్న పేదలకు సుమారు 50 దుపట్లు పంచడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బైరా నాగరాజు, రావి మురళి, బుజ్జి, నాగు, చరణ్, కానూరి బాబీ, మాజీ ఎంపీటీసీ వాసు, బంగారాజు, బాబి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహుని నిత్యాన్నదానంనకు లక్ష విరాళం..



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 27**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయములో నిర్వహించే నిత్యాన్నదానట్రస్ట్ నకు విజయవాడ వాస్తవ్యులు తోటపల్లి శ్రీనివాసరావు రూ 1,00,000 విరాళముగా సమర్పించియున్నారు. వీరికి శ్రీ స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మోకా నాగవర ప్రసాద్ శ్రీ స్వామి వారి చిత్రపటం, ప్రసాదములను అందజేసినారు. ఈ కార్యక్రమంలో నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పీలేరులో సామాజిక తనిఖీ బహిరంగ సభ

### ఎంపీడీవో శివశంకర్



**జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పీలేరు, మార్చి 28. సిటిజన్ టైమ్స్.**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధిలో పీలేరు మండలంలోని గ్రామ పంచాయతీలలో 01-04-2024 నుండి 31-03-2025 వరకు నిర్వహించిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని పీలేరు ఎంపీడీవో శ్రీ శివశంకర్ మరియు ఉపాధి హామీ పథకం ఏపీఓ శ్రీ అశోక్ రెడ్డి సంయుక్త పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తనిఖీల వివరాల ప్రకారం, మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన అన్ని అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామ స్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టి, గ్రామ సభలను నిర్వహించి నివేదికలను సిద్ధం చేసిందని, నివేదికలను ప్రజాప్రతినిధులు,అధికారులు, కార్మికులు, రైతులు, మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో ప్రజా వేదికలో ప్రజలకు వెల్లడించేందుకు ఆదివారం (29-03-2026) ఉదయం 10:00 గంటలకు పీలేరు ఉపాధి హామీ కార్యాలయం (ఎన్.ఎల్.ఆర్.సి భవనం ప్రాంగణంలో) బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు. బిసామాజిక తనిఖీ ద్వారా పారదర్శకత, బాధ్యతాయుత పాలన మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

## అమరావతికి అనుకూలమో, వ్యతిరేకమో

# జగన్ సమాధానం చెప్పాలి


**కీలకమైన సమావేశం జరుగుతుంటే బెంగళూరులో ఏంచేస్తున్నారు?**

**ఇది వ్యక్తిగతమైంది కాదు. 5కోట్ల ఆంధ్రులకు సంబంధించిన విషయం.**

**రాజధాని అమరావతే అని అబద్ధం చెప్పి సీఎం అయి మూడుముక్కలాట ఆడారు.**

**అమరావతి రైతులు, ఆంధ్రరాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణలు చెప్పాలి.**

**అమరావతి తీర్మానంపై శాసనసభలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ ఉద్వేగభరిత ప్రసంగం.**



**అమరావతి (సిటిజన్ టైమ్స్) మార్చి 28**

అమరావతికి, ఆంధ్రప్రదేశ్ కు అనుకూలమో, వ్యతిరేకమో జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు. అమరావతిపై తీర్మానం చేసేందుకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో మంత్రి ఉద్వేగంగా ప్రసంగించారు. --మనందరం అమరావతి రైతులకు శిరస్సు వంచి నమస్కరించాలి. అమరావతి రైతుల త్యాగం వల్లే మనమంతా ఇక్కడ కూర్చున్నాం. ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుంది. 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు శాశ్వత పునాది వేసి, వారి కలలను సాకారం చేసే సమావేశమిది. 5కోట్ల ఆంధ్రుల ఆశలకు రెక్కలు తొడిగే సమావేశమిది. ఇది కేవలం ఒక తీర్మానం కాదు...చరిత్రకు సాక్ష్యం. ఆనాడు పొట్టి శ్రీరాములు గారు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగం వల్లే కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. వివిధ కారణాల వల్ల మూడేళ్ల తర్వాత తెలంగాణా, ఆంధ్ర కలిసి హైదరాబాద్ రాజధానిగా ముందుకు నడిచాం. 58సంవత్సరాలు తెలుగువారందరూ కలసికట్టుగా హైదరాబాద్ ను అభివృద్ధి చేశారు. నేను కూడా పుట్టిపెరిగింది హైదరాబాద్ లోనే. హైదరాబాద్ లో ప్రతి గల్లీ నాకు తెలుసు. మనందరికీ ఆ ప్రాంతంతో ఒక ఎమోషనల్ ఎటాచ్ మెంట్ ఉంది. ఐటి, ఫార్మా, ఫైనాన్సియల్ సర్వీసెస్ తదితర రంగాల్లో పెద్దఎత్తున చంద్రబాబు పెట్టుబడులు తెచ్చి, హైదరాబాద్ ను అభివృద్ధి చేయడం మనమంతా కళ్లారా చూశాం. ముఖ్యమంత్రి గారు మొదటిసారి ప్రమాణస్వీకారం చేసినపుడు నేను 8వతరగతి చదువుతున్నాను. ఆనాడు విజన్ -2020 అంటే చాలామంది ఎగతాళి చేశారు. ఈరోజు మనం దానిని సాధించుకున్నాం. ప్రపంచమంతా మనవైపు చూసేవిధంగా సైబరాబాద్‌ను నిర్మించుకోగలిగాం. అప్పుడు ఆంధ్రరాష్ట్రం శరీరమైతే హైదరాబాద్ గుండెగా నిలబడింది. అందరం కలసికట్టుగా చెమటోడ్చి హైదరాబాద్ ను అభివృద్ధి చేసుకున్నాం. ఆనాడు మెజారిటీ సభ్యులు, ప్రజలు రాష్ట్రాన్ని విభజించవద్దని కోరారు. అయినా పార్లమెంటులో టివిలు కట్ చేసి, చర్చలేకుండా రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారు. మన అభిప్రాయం తెలుసుకోకుండా విభజన చేశారన్న బాధ ఇప్పుడు కూడా మనందరిలో ఉంది. ఒక ప్రాంతానికి రాజధాని, అసెంబ్లీ, సచివాలయం, మంత్రుల క్వార్టర్స్ అన్నీ ఉన్నాయి. మరొక రాష్ట్రానికి రాజధాని ఏదో కూడా చెప్పలేదు. ఆనాటి బిల్లు వల్ల ఈరోజు కూడా మనందరం ఇబ్బంది పడుతున్నాం. షెడ్యూలు 9,10 సమస్యలను ఇప్పటికీ పరిష్కరించలేదు. అత్యంత నాసిరకం భవనాలను ఆనాడు మనకు ఇచ్చారు. అతి దారుణమైన భవనాలను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రయాణాన్ని ప్రారంభించాం. ఒక్క మాటలో చెప్పాలంటే కట్టుబట్టలతో మెడబట్టి బయటకు గెంటేశారన్న ఫీలింగ్ ఈరోజుకు కూడా నాలో ఉంది. 16వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఆనాడు ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేశారు. శాసనసభ కూడా హైదరాబాద్ లో ఉండేది. వేగంగా రాజధానిని నిర్మించుకోవాలని చంద్రబాబు ఆలోచన చేశారు. కృష్ణా -- గుంటూరు మధ్యలో 5కోట్ల ఆంధ్రుల కోసం రాజధాని నిర్మిస్తాం, అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. ఆరోజు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే చిన్నరాష్ట్రంగా మారాం, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడానికి సిద్ధంగా లేను, అమరావతికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని చెప్పారు. ఆనాడు జనసేన, భారతీయ జనతాపార్టీలు ముందుకువచ్చి అమరావతే శాశ్వత రాజధానిగా ఉండాలని వారి మద్దతు తెలిపారు. అమరావతి అనేది కేవలం భూమికాదు, ఒక ఎమోషన్. రైతుల త్యాగంతో ఏర్పడింది అమరావతి. రైతులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి 58రోజుల్లో సుమారు 35వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారు. రైతుకు భూమి కేవలం ఆస్తికాదు, అది వాళ్ల జీవితం, గుర్తింపు, వారి భవిష్యత్. అలాంటి భూమిని ఆంధ్రరాష్ట్రం కోసం రైతులు త్యాగం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న పలువురు రాజధానిలో కులప్రస్తావన తెచ్చారు. ఒకే కులానికి దోచిపెడుతున్నామని అనేక ఆరోపణలు చేశారు. పొన్నూరు నాగేశ్వరరావు అనే దళిత రైతు రాజధానికోసం భూమి ఇచ్చారు. ఆ భూమి ధర పెరగడంతో వారి పాపను ఎంబిబిఎస్, కుమారుడ్ని ఎంబిఏ చదివించారు. అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారిపోయాయి. రాజధాని ఒక ఎకనమిక్ క్యాపిటల్ గా ఉండాలి, ముందుచూపుతో రాజధాని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ నిజాం, సికింద్రాబాద్ బ్రిటిష్ వారు ఏర్పాటుచేస్తే... సైబరాబాద్ ను చంద్రబాబు గారు నిర్మించారు. ముందుచూపు, విజన్ తో ఆయన ఇందుకు శ్రీకారం చుట్టారు. ఈరోజు ఢిల్లీ కాలుష్యం కష్టాలు, బెంగళూరు పడుతున్న ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదన్న ఉద్దేశంతో కచ్చితమైన ఎకోసిస్టమ్ తో అమరావతిలో రాజధానిని నిర్మించాలని భావించారు. ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా అత్యుత్తమ ప్రమాణాలతో రాజధాని ప్లాన్ రూపొందించారు. 2014-19 నడుమ సింగపూర్ ప్రభుత్వాన్ని ఒప్పించి మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు. ప్రపంచంలోనే బెస్ట్ ఆర్చిటెక్ట్ నార్మన్ ఫోస్టర్స్ ను తెచ్చి సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లను రూపొందించారు. కేవలం అమరావతి మాత్రమే కాదు, అభివృద్ధి వికేంద్రీకరణ చేసిచూపింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. కియా మోటార్స్ వచ్చేవరకూ అనంతపురం అత్యంత వెనుకబడిన జిల్లాల్లో ఒకటిగా ఉండేది. అలాంటి అనంతపురం ఈరోజు కియా కారణంగా తలసరి ఆదాయంలో టాప్ -5కి వచ్చింది. పంటలు పండని జిల్లాల్లో కార్ల పంట పండించారు. కియా మోటార్స్ తోపాటు అనుబంధ సంస్థలను కూడా తెచ్చి ఎకోసిస్టమ్ క్రియేట్ చేశారు. రాయలసీమ వ్యాప్తంగా నేను పాదయాత్ర చేశాను. నాడు చంద్రబాబు నాయుడు ముందుచూపుతో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుచేసి, హార్టికల్చర్ మిషన్ ముందుకు తీసుకెళ్లారు. వాటి ఫలితాలు చూసి నేనే ఆశ్చర్యపోయా. శింగనమల, తాడిపత్రి వంటి ప్రాంతాల్లో పచ్చటి అరటితోటలు కన్పించాయి. ఉత్తరాంధ్రకూ అభివృద్ధిలో సమప్రాధాన్యం ఇస్తూ ఐటి, మెడికల్ డివైస్ పరిశ్రమలను తెచ్చారు. నేను పాదయాత్రలో కూడా అనేకమార్లు చెప్పాను. నిజం చేదుగా... అబద్ధం తీయగా ఉంటుంది అని. ఆనాడు జగన్ అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చారు. తాను ఈ ప్రాంతంలోనే ఇల్లు కట్టుకుంటున్నానని, అమరావతి రాజధాని ఎక్కడకూ వెళ్లదని చెప్పారు. అబద్ధం చెప్పి 151సీట్లు గెలిచారు. గెలిచిన వెంటనే ప్లేట్ ఫిరాయించారు. 3రాజధానుల పేరుతో మూడుముక్కలాట ప్రారంభించారు. అమరావతిని నాశనం చేశారు. అలాగని ఉత్తరాంధ్రలో కూడా ఆయన చేసిందేమీ లేదు. ఒక్క వ్యక్తి బతకడానికి 700కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నాడు. ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు, ఒక్క పరిశ్రమా తేలేదు. కర్నూలును న్యాయరాజధాని చేస్తానని కనీసం అక్కడకు ఒక్క బెంచి కూడా తీసుకెళ్లలేదు. మాయమాటలు చెప్పి, మభ్యపెట్టాలని ప్రయత్నించారు. అందుకే ప్రజలు 151 సీట్లను 11కి తీసుకొచ్చారు. ఈ సభాముఖంగా జగన్మోహన్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నా. అబద్ధం చెప్పినందుకు అమరావతి రైతులకు, ఆంధ్రరాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పండి. మూడుముక్కలాట ఎనౌన్స్ మెంట్ అయిన తర్వాత అమరావతి రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. 5కోట్ల ఆంధ్రుల కోసం వారు 1631రోజులు పోరాడారు. ఎప్పుడూ గడపదాటని మహిళలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. గతంలో నేనుకూడా ఎమ్మెల్సీగా ఉన్నాను. సభకు రావాలంటే భయపడేవాళ్లం. దారిపొడవునా రోడ్లపై మూడువేలమంది పోలీసులు ఉండేవారు. జగన్ అసెంబ్లీకి రావాలంటే పరదాలు కట్టుకుని వచ్చేవారు. ఆయనకు తప్పు చేశానని తెలుసు కాబట్టే, భయంతో బతికారు. మహిళలు పెద్దఎత్తున పోరాడితే బూటుకాళ్లతో తన్నారు, జుట్టుపట్టుకుని ఈడ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అడిగినందుకు ఈ దాష్టీకానికి పాల్పడ్డారు. మంగళగిరి నియోజకవర్గం కృష్ణాయపాలెంలో భూములు త్యాగంచేసిన దళిత రైతులకు సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకెళ్లి జైలులో పెట్టారు. 2023లో రాజధాని ప్రాంతంలో యువగళం పాదయాత్ర చేస్తూ, రైతులను కలిశాను. ఒకేరాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అని చెప్పాను. ఈరోజు ఎన్ డిఎ కూటమి కూడా అందుకు కట్టుబడి ఉంది. ఆనాటి ఉద్యమాన్ని చూపినందుకు మీడియాపై కూడా కేసులు పెట్టారు. ఈటివి విలేకరిపై అటెంప్ట్ రేప్ కేసు పెట్టారు. ఎవరినీ వదిలిపెట్టలేదు, రైతులపై కేసులు పెట్టారు, ప్రతిపక్షంలో పోరాడుతున్న ప్రజాప్రతినిధులపై కేసులు పెట్టారు, మీడియాపై కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను నొక్కాలని ప్రయత్నించారు. ఎన్నిచేసినా ఉద్యమం ఆగలేదు. ఆనాడు స్పీకర్ స్థానంలో కూర్చున్న తమ్మినేని సీతారాం అమరావతి మహిళలను వేశ్యలతో పోల్చారు. పోరాటం చేస్తున్న మహిళలను జగన్ పెయిడ్ ఆర్టిస్టులని అవమానించారు. ఆయనకు మహిళలంటే ఎంత చిన్నచూపో ఇదొక ఉదాహరణ.

మూడురాజధానుల బిల్లు తెచ్చినపుడు తెలుగుదేశం శాసనసభ్యులు ప్రతిపక్షంలో ఉండి పోరాడారు, బలం సరిపోలేదు. బిల్లు కౌన్సిల్ కు వచ్చింది. అప్పుడు నేను ఎమ్మెల్సీగా ఉన్నా, అందరం కలసికట్టుగా పోరాడాం. మమ్మల్ని ఎగతాళి చేశారు. మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు నేతృత్వంలో ఆ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపాలని డివిజన్ అడిగాం. మండలిలో హోరాహోరీగా చర్చ జరుగుతుండగా, గ్యాలరీలోకి వైకాపా శాసనసభ్యులు వచ్చారు. ఏం జరుగుతుందో తెలుసుకుందామని చంద్రబాబు గారు వచ్చారు. వైకాపా మంత్రులు, సభ్యులు ఆయనను చుట్టుముట్టారు. అనరాని మాటలతో ఆయనను అవమానించారు. అప్పుడు బాబుగారికి మా ఎమ్మెల్యేలు అనగాని సత్యప్రసాద్, భవాని, డిబివిఎస్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, సాంబశివరావు రక్షణగోడగా నిలబడ్డారు. ఆనాడు చంద్రబాబునాయుడుపై దాడిచేయాలనే ప్రయత్నం జరిగింది. ఇది వ్యక్తిగతమైంది కాదు. 5కోట్ల ఆంధ్రులకు సంబంధించిన విషయం. వారికోసం బిల్లు సెలక్ట్ కమిటీకి పంపించమని మేం అడిగాం, మండలి చైర్మన్ షరీఫ్ గారు బిల్లు సెలక్ట్ కమిటీకి పంపిస్తున్నామని చెప్పినందుకు మంత్రులు టేబుళ్లపై నిలబడ్డారు. ఒకమంత్రి లోపలకు వెళ్లి చైర్మన్ పై చేయికూడా చేసుకున్నారు. షరీఫ్ గారు ఏం తప్పుచేశారని అంతలా అవమానించారు, మెజారిటీ సభ్యుల నిర్ణయంపై ఆయన నిలబడటం తప్పా? చైర్మన్ ఎసెంట్ (ఆమోదం) లేకుండా గవర్నర్ కు బిల్లు పంపించారు. పార్లమెంటు ప్రాక్టీసెస్ ను ఎలా పక్కదారి పట్టించారనడానికి ఇదొక ఉదాహరణ. అందుకే ఆ బిల్లు వారు వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

అడుగడుగునా మమ్మల్ని అవమానించారు, ఇబ్బందిపెట్టారు. అయినా ఫర్వాలేదు, 5కోట్ల ఆంధ్రుల కోసం నిలబడాలని చంద్రబాబు చెప్పిన మాటమేరకు మేమంతా కలసికట్టుగా పోరాడాం. అంతేకాకుండా మామధ్యే చిచ్చుపెట్టడానికి ప్రయత్నించారు. ఉత్తరాంధ్ర నుంచి వచ్చిన శాసనసభ్యులు విశాఖకు వ్యతిరేకంగా మాట్లాడతారా అంటూ రెచ్చగొట్టారు. మా ఎమ్మెల్యేలు గణబాబు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ అంతా ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి అనే మాటకు కట్టుబడి నిలబడ్డారు. చంద్రబాబు గారి నేతృత్వంలో విశాఖ అభివృద్ధి చెందుతుందని టిడిఎల్పీ సమావేశంలో వారంతా విశ్వాసం వెలిబుచ్చారు. అయిదేళ్లు కలసికట్టుగా పోరాడాం, అందుకే 164స్థానాల్లో ఎన్ డిఎ కూటమి విజయం సాధించింది.

మనమంతా వ్యవస్థలకు కాపలాదారులం మాత్రమే. ఎవ్వరం భూమిపై శాశ్వతం కాదు...కానీ వ్యవస్థలు శాశ్వతం. ఒక్కసారి హైదరాబాద్ అభివృద్ధి చూడండి. ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత వచ్చిన రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్ అంతా హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారు. కానీ ఆంధ్రరాష్ట్రంలో మాత్రమే ఒక్క వ్యక్తి వల్ల తీవ్రమైన విధ్వంసం జరిగింది. ఆయన పాలనలో అయిదేళ్లు కాదు, 30ఏళ్లు మనం వెనక్కివెళ్లాం. ఈరోజు పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఐటి మంత్రిగా నేను పారిశ్రామికవేత్తలను కలిస్తే... మళ్లీ జగన్మోహన్ రెడ్డి రాడని గ్యారంటీ ఇస్తారా అని అడుగుతున్నారు. ఈరోజు భారతదేశంలో వందరూపాయల పెట్టుబడులు వస్తే... అందులో 25.3 రూపాయలు ఏపీకి వస్తున్నాయి. జగన్ అనే వ్యక్తి మధ్యలో రాకపోయి ఉంటే అది 50రూపాయలు అయి ఉండేది.

అందుకే ఈరోజు రాష్ట్ర ప్రజలు, యువకులు, జెన్ -- జి ఆలోచించాలి. మనభవిష్యత్ మనం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఒక్క అవకాశం పేరుతో ఓటువేస్తే ఎంత నష్టపోయామో అందరం చూస్తున్నాం. ఆంధ్రరాష్ట్రం ఎంత వెనక్కి వెళ్లిందో చూడండి. ఈరోజు పక్కరాష్ట్రాలను చూసి ఒక ఆంధ్రుడిగా నేను అసూయ పడుతున్నాను. హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరు ఎంతో అభివృద్ధి చెందాయి. రాష్ట్రాన్ని మెరుగ్గా తీర్చిదిద్దాలి, అమరావతిని అద్భుతంగా నిర్మించాలి. అన్నిప్రాంతాలకు పెట్టుబడులు తెచ్చి అభివృద్ధి చేయాలన్న కసి, పట్టుదలతో మేమంతా పనిచేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవనన్న నాయకత్వంలో ఈరోజు రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఈరోజు భారతదేశంలో టీమ్ -11 కెప్టెన్, పులివెందుల ఎమ్మెల్యేతో సహా ఎవరూ ఊహించలేదు. ఆర్సెల్లార్ మిట్టల్ రాష్ట్రానికి వస్తుందంటే మమ్మల్ని ఎగతాళి చేశాడు, లోకేష్ అబద్ధం చెబుతున్నాడని చెప్పాడు. ఈరోజు మనందరం గర్వపడాలి, భారతదేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రకు తీసుకువచ్చింది ఈ ప్రభుత్వం.

సోలార్ తో పాటు అనేక పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. క్యాంపా కోలా రిలయన్స్ పరిశ్రమను కర్నూలుకు తెచ్చాం. ఒక్కోజిల్లాకు ఫోకస్డ్ గా క్లస్టర్ బేస్డ్ డెవలప్ మెంట్ ప్లాన్ అమలుచేస్తున్నాం. ప్రజాప్రభుత్వంలో ఏ ఒక్క జిల్లా వెనుకబడ కూడదు. అన్నిజిల్లాలు సమగ్రాభివృద్ధి చెందాలి. కానీ, ఒకే రాజధాని రాష్ట్రానికి ఉండాలనే లక్ష్యంతో ఎన్ డిఎ కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అనంతపూర్ ఆటోమోటివ్ హబ్ గా, నార్త్ అనంతపూర్, కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్ గా, కడపలో సిమెంటు ఫ్యాక్టరీలు, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, చిత్తూరు జిల్లాలో ఎలక్ట్రానిక్స్, ఎసిల తయారీ పరిశ్రమలు, నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ మారిటైమ్ సెక్యూరిటీ పరికరాల యూనిట్, ప్రకాశం జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్లు, గుంటూరు జిల్లాలో క్వాంటమ్ హబ్, అమరావతి పనులు పరుగెత్తిస్తున్నారు. ఉభయగోదావరిలో ఆక్వాని ప్రోత్సహిస్తున్నాం, గ్రీన్ ఎనర్జీ హైడ్రోజన్ హబ్ గా తయారుచేస్తున్నాం. ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా, ఐటి కంపెనీలు, డేటా సిటీ, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, స్టీల్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం.

ఇదీ అభివృద్ధి వికేంద్రీకరణ అంటే. ఒక వ్యక్తి బతకడానికి 700 కోట్ల రూపాయలతో ఇల్లు కట్టుకోవడం కాదు. 5కోట్ల ఆంధ్రులు ఒక్కసారి ఆలోచించండి. ఇప్పటికే తీవ్రంగా నష్టపోయాం. ఈరోజు దక్షిణ భారతదేశంలోనే అతితక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అయిదేళ్లలో ఎంత వెనక్కివెళ్లామో రాష్ట్రప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒక పక్క ముఖ్యమంత్రి చంద్రబాబు, మరో పక్క ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, డిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీజీ, హోంమంత్రి అమిత్ షా గారు త్వరగా పరిశ్రమలు గ్రౌండ్ చేయండి, ఆంధ్రప్రదేశ్ సొంతకాళ్లపై నిలబడాలంటూ ప్రోత్సహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రధాని మోదీ, సిఎం చంద్రబాబు కలసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అమరావతి కోసం కేంద్రప్రభుత్వం రూ.16వేల కోట్ల గ్రాంటు ఇచ్చింది. ఆగిపోయిన పోలవరం పనులను పరుగెత్తిస్తున్నాం. గూగుల్ డేటా సెంటర్ ఏపీకి తీసుకురావడానికి వారు కొన్ని షరతులు పెట్టారు. మూడు సమస్యలు తలెత్తితే ముఖ్యమంత్రి ఆ ఫైల్ తీసుకొని అర్ధరాత్రి 12.30గంటలకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వద్దకు వెళ్లారు. పర్మినెంట్ ఎస్టాబ్లిష్ మెంట్ పై టాక్స్ ఎగ్జంప్షన్ ఇస్తే, పెద్దఎత్తున డేటా కంపెనీలు వస్తాయని చెప్పి ఒప్పించారు. ఆర్సెలర్ మిట్టల్ రావడానికి కేంద్రానికి సంబంధించిన పైప్ లైన్ సమస్య ఉంటే ముఖ్యమంత్రి స్వయంగా వెళ్లి ప్రధానితో మాట్లాడి అనుమతి తెచ్చారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ పవర్ అది. దొంగబ్బాయి ఎప్పుడూ దొంగమాటలే చెబుతాడు. ఆయనకు సాక్షి దొంగపేపర్, చానల్ ఉన్నాయి. మళ్లీ ప్రజలకు దొంగమాటలు చెప్పడానికి పాదయాత్ర చేస్తానని అంటున్నాడు. అందుకే 5కోట్ల ఆంధ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నా. ఇది నాకొక ఎమోషనల్ మూమెంట్. 2019 నుంచి అమరావతి కోసం శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులంతా పోరాడాం, ఉద్యమం చేశాం. ఆనాడు జై అమరావతి అన్నందుకు కౌన్సిల్ లో నాపై దాడిచేశారు. నా ఫోన్, కాగితాలు లాక్కునే ప్రయత్నం చేశారు. కానీ, నిజం నిప్పులాంటిది, ఈరోజు నిజం గెలిచింది, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో అమరావతి ఏకైక శాశ్వత రాజధాని అని తీర్మానంచేసి, పార్లమెంటులో ఆమోదం పొందాలని కోరుతున్నా. ఇక ఏ తుగ్లక్ పొరపాటున వచ్చినా రాజధానిని మార్చలేరు. అందరం కలసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్లాలి. నేను జగన్ ను ఈ సందర్భంగా ఒక ప్రశ్న అడగాలని అనుకుంటున్నా. కీలకమైన అంశంపై ఈరోజు తీర్మానం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆయన సభకు రాలేదు, 11మందిలో ఒక్కరు కూడా రాలేదు, వైకాపా సీట్లన్నీ ఖాళీగా ఉన్నాయి. మీరు అమరావతికి, ఆంధ్రప్రదేశ్ కి అనుకూలమా, వ్యతిరేకమా? ఈరోజు జగన్ బెంగళూరులో ఉన్నారు. ఇంత కీలకమైన బిల్లుపై చర్చ జరుగుతుంటే జగన్మోహన్ రెడ్డి బెంగళూరులో ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలి-- అని మంత్రి లోకేష్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన అమరావతి తీర్మానాన్ని బలపర్చే అవకాశం లభించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉందాం...

## కేడర్ విత్ లీడర్‌లో అమూల్య




**రాజోలు సిటిజన్ టైమ్స్, మార్చి 27**

డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గంలో 22 వ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కేడర్ విత్ లీడర్" లో టిడిపి ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్య తాటిపాక గ్రామంలో జి ఎస్ గార్డెన్స్ నందు వారి కార్యాలయం వద్ద నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు కూటమి శ్రేణుల నుండి పార్టీ నాయకులతో కలిసి అర్జీలు స్వీకరించారు. అమూల్య మాట్లాడుతూ మన




ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా రంజక పాలన చేస్తూ అందరి మన్ననలను పొందుతుందని, గ్రామాలలో ప్రజల కష్టసుఖాలలో కూటమి శ్రేణులు ప్రజలకు అండగా ఉందాం అని తెలిపారు. మార్చి 29 న పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఉన్నందున గ్రామ గ్రామాన పండగ వాతావరణంలో పార్టీ జెండాలు ఆవిష్కరించి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావుకి ఘనంగా నివాళులర్పించ వలసిందిగా నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లంకే శ్రీనివాసరావు, పిన్నమరాజు శ్రీనివాసరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గొనిపాటి రాజు, మండల పార్టీ అధ్యక్షులు అనుచూరి సునీత రామ పురుషోత్తం, అడబాల సాయిబాబా, తాడి సత్యనారాయణ, తదితర కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది: నాదెండ్ల మనోహర్



**అమరావతి, సిటిజన్ టైమ్స్, మార్చి 28:**

అమరావతి రాజధాని కోసం పోరాడుతున్న రైతులను పరామర్శించేందుకు జనసేన అధినేత, పవన్ వస్తుంటే గత ప్రభుత్వం ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్న తీరును నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక నాయకుడిని ప్రజల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం అత్యంత దారుణమని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విభజనతో జరిగిన తీరని నష్టాన్ని పూడ్చుకునేందుకు రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములను త్యాగం చేశారని... అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది రాష్ట్ర ప్రజలందరి మనోభావాలకు సంబంధించిన విషయమని నాదెండ్ల పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ చేసిన అరాచకాలు, రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టాయని ఆయన విమర్శించారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి రైతులు దాదాపు 1631 రోజులు నిరంతరాయంగా పోరాటం చేశారని నాదెండ్ల కొనియాడారు. రాజ్యాంగ ప్రక్రియను విస్మరించి గత ప్రభుత్వం తీసుకున్న తుగ్లక్ నిర్ణయాలపై మహిళలు చంటి బిడ్డలను ఎత్తుకుని రోడ్లపైకి వచ్చి చేసిన పోరాటం మరువలేనిదని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. రాజధాని అమరావతిపై చట్టబద్ధత తీర్మానం ఆ రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని అన్నారు.

## మొక్కజొన్న రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ.

**మొక్కజొన్న రైతులకు భారీ ఊరట దిశగా కీలక ప్రయత్నం.**



**అమరావతి:( సిటిజన్ టైమ్స్ ): మార్చి:28:**

రాష్ట్రంలో రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు, అభ్యున్నతే లక్ష్యముగా వెంటనే చర్యలు చేపట్టారు. 2025-26 రబీ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.83 లక్షల హెక్టార్లలో సాగు జరిగి 37 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి నమోదు అయినప్పటికీ, మార్కెట్ ధరలు కనీసం మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతుల తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని మంత్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అత్యవసర అవసరాల నిమిత్తం రైతులు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి వస్తుందని వివరించిన మంత్రి, ఈ పరిస్థితుల్లో తక్షణమే కేంద్రం జోక్యం అవసరమని ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు. రైతులకు న్యాయమైన ధరలు కల్పించాలనే లక్ష్యంతో ధర లోపం చెల్లింపు :( పి డి పి ఎస్ స్కీమ్ )ను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ( ఎం ఐ ఎస్ ) ద్వారా అమలు చేయాలని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ కు 100% నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించేలా చేయాలని, అలాగే ప్రస్తుతం 25% పరిమితిని 100% ఉత్పత్తికి విస్తరించి, జూన్ 2026 వరకు పథకాన్ని కొనసాగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైవియు అభివృద్ధి పై ప్రజాప్రతిధులు స్పందించాలి..

### నిర్మాణ దశలో ఆగిన భవనాలను పూర్తి చేయాలి...

### వైవియులో ఇంజనీరింగ్, ఫార్మసీ, లా, బి. ఎడ్ కోర్స్ లను ఏర్పాటు చేయాలి....

**సిటిజెన్ టైమ్స్,కడప మార్చి 28**

ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్, వైవియు పరిరక్షణ కమిటీ కన్వినర్ అమృత కుమార్ కో-కన్వీనర్ భరత సింహ యోగి వేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి వంద కోట్ల నిధుల్లీ కేటాయించి నిర్మాణ దశలో ఆగిన భవనాలను పూర్తి చేయాలని, దాని జిల్లా ప్రజాప్రతినిధులు మాట్లాడాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్, వైవియు పరిరక్షణ కమిటీ కన్వినర్ అమృత కుమార్,కో-కన్వీనర్ భరత సింహ లు డిమాండ్ చేశారు. శనివారం వైవియులోని ఆర్ట్స్ బిల్డింగ్ లో విద్యార్థుల తో సమావేశం ఏర్పాటు చేసి, కరపత్రలు పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యా కు కేంద్రమైన వైవియి దశబ్దలుగా నిధులు లేకా భవనాలు నిర్మాణ దశలో ఆగిపోయి శిదిలావస్థకు చేరుతున్నాయాన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ లకు అక్కడ అవసరం మెరకంటే ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారన్నారు. కానీ వైవియుకు మాత్రం ప్రతి ప్రభుత్వం లో అన్యాయం జరుగుతుందిన్నారు. ఇప్పటికి వైవియిలో నిర్మాణ దశలో ప్రధాన పరిపాలన భవనం, మానేజ్మెంట్ బ్లాక్, హాస్పిటల్, ప్రహరీ గోడ ఇలా అన్ని కూడా నిర్మాణ దశలోనే



ఆగిపోయాన్నారు. ఇంకా నిర్మాణంకు నోచుకోని వైస్ ఛాన్సెలర్, రిజిస్ట్రార్ బంగ్లా, అధ్యాపాక, అధ్యాపాకేతార నివాస సముదాయాలు, స్కూల్, గర్ల్స్ హాస్టల్ ఇలా చాలా పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటికి కావాల్సిన నిధులు కేటాయించటంతో పాటు, కొత్త కోర్సులను తెచ్చేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు వంశీ, ఉపాధ్యక్షులు సుమన్ పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో సైబరబాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ ప్రారంభం



**శేరిలింగంపల్లి, సిటిజన్ టైమ్స్, మర్చి 28**

సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను నగరంలో పటాన్ చెరువు నుండి మణికొండ వరకు దాదాపు 22 కిలోమీటర్ల "సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ " కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై సీఎంసీ కమిషనర్ సృజన , జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు,హెల్త్ అడిషనల్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య , డీసీ సేవా ఇస్లావత్ లతో కలిసి జెండా ఊపి డ్రైవ్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నగర పరిశుభ్రత లక్ష్యంగా ఈ మెగా డ్రైవ్‌ను చేపట్టినట్లు తెలిపారు. 22 కి.మీ. మార్గాన్ని 44 విభాగాలుగా విభజించి, ప్రతి విభాగంలో పారిశుద్ధ్య సిబ్బందిని, చెత్త సేకరణ వాహనాలు సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు చెప్పారు.ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, ఉబిడి విభాగాలు సమన్వయంతో ఫుట్‌పాత్ మరమ్మతులు, ఆక్రమణల తొలగింపు, హ్యాంగింగ్ వైర్ల క్లియరింగ్, చెట్ల కొమ్మల కత్తిరింపు వంటి పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పౌరులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన సైబర్‌బాద్ నిర్మాణంలో అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, చింత కింది రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శశాంక్, పవన్, లక్ష్మణ్, సాయి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## అమరావతి కి చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడం హర్షణీయం -ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని

**విజయవాడ :( సిటిజన్ టైమ్స్ ): మార్చి:28:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ చారిత్రాత్మక తీర్మానంతో అమరావతి రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందటమే కాకుండా, రాష్ట్రం సైతం అన్ని రంగాలలోనూ పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ దుష్ట పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజధాని లేని రాష్ట్రంగా ఉందన్నారు. అమరావతి ప్రాంతం పై అక్కసుతో రాజధాని విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్పట్లో మూడు ముక్కలాట ఆడిందన్నారు. రాష్ట్ర ప్రజలు సైతం ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు తమ రాష్ట్ర రాజధాని ఏదో చెప్పుకోలేని స్థితికి నాటి వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని దిగజార్చిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లోనే రాష్ట్ర ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి ప్రాంతానికి చట్టబద్ధత కల్పించడం కేంద్రాన్ని కోరడం, రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి శాశ్వత రాజధానిగా ఉండేలా అసెంబ్లీ వేదికగా తీర్మానం చేయటం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు. అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి తమ నిర్ణయాన్ని పంపటం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, కానీ ఇప్పటికీ కూడా వైయస్ఆర్సీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని విషయంలో స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఇదే వైఖరి వైసిపి కొనసాగిస్తే రానున్న కాలంలో పార్టీని రాష్ట్ర ప్రజలు రాష్ట్రంలో కనుమరుగు చేయటం ఖాయం అని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు.

## బాలల హక్కుల కమిషన్ సభ్యురాలిగా నాగ మానస



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT



**అమలాపురం సిటిజె న్ టైమ్స్ మార్చి 28**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏపీఎస్ సిపి సిఆర్ సభ్యురాలిగా అమలాపురం నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు డాక్టర్ నాగ మానస నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆమె నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు. ఆమె సేవలు రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తాయనే విశ్వాసాన్ని జన సైనికులు వ్యక్తం చేస్తున్నారు. కమిషన్ సభ్యురాలిగా నియమితులైన డాక్టర్ నాగ మానసను పలువురు అభినందించారు.

## వైభవంగా శ్రీ రామ నవమి కళ్యాణ వేడుకలు... ఎమ్మెల్యే దేవ..





**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మార్చి 27**

అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం లో శ్రీ రామ నవమి పురస్కరించుకొని మలికిపురం, గూడపల్లి, ఇరుసుమండ, శృంగవరప్పాడు, అంతర్వేది గ్రామాలలో జరిగిన శ్రీ రామ నవమి వేడుకలలో శాసన సభ్యులు దేవ వరప్రసాద్ పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణం తిలకించారు. ఎమ్మెల్యే దేవ కు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా భక్తులు అందరికీ శ్రీరామ నవమి శు భాకాంక్షలు ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదంలు స్వీకరించారు.

## జి టి సి ఎం సంస్థ ద్వారా అరుదైన గౌరవం అందుకున్న కాకతీయ రాజు దంపతులు





**కాకినాడ జిల్లా, గొల్లపాలెం సిటిజన్ టైమ్స్ మార్చి 28:-**

గొల్లపాలెం కు చెందిన కాకతీయ విద్యా సంస్థల అధినేత కాకతీయ రాజు మరియు కాకతీయ చైర్పర్సన్ పద్మలత, శనివారం జి టి సి ఎం సంస్థ ద్వారా గ్రాడ్యుయేషన్ స్వీకరించి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం సెంట్రల్ చర్చ్ అధినేత అపో.బిషప్.ఎం శామ్యూల్ మరియు నీలావతి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిటి సీఎం డైరెక్టర్ బెంజిమెన్ మరియు వారి బృందం ప్రత్యేకంగా హాజరై గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.విశిష్ట సేవలు అందిస్తూ వ్యాపారంలో విజయవంతంగా ముందుకు సాగుతూ దేవుని సేవలో నిబద్ధతో సేవలు అందిస్తున్న కాకతీయ రాజు పద్మలత దంపతులకు ఈ విశిష్ట గౌరవం దక్కడం పట్ల పలువురు అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కాకతీయ హోండా షోరూం స్టాఫ్, కిమ్ స్కూల

కాజులూరు స్టాఫ్,కొలంక ఎస్.డి.వి.వి ఆర్ స్టాఫ్,అలాగే పలువురు పెద్దలు, ఈ దంపతులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రాజమండ్రి-కాకినాడ పోర్ట్ స్పెషల్ ట్రైన్ ఇక శాశ్వత సర్వీసు

రాజమండ్రి, సిటిజన్ టైమ్స్, మార్చి 28:

రాజమండ్రి - కాకినాడ పోర్ట్ మధ్య రోజూ ప్రయాణించే వారికి రైల్వే శాఖ శుభవార్త అందించింది. ఈ మార్గంలో తాత్కాలికంగా నడుస్తున్న స్పెషల్ రైలును ఇకపై శాశ్వత సర్వీస్‌గా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. రాజమండ్రి బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చేసిన విజ్ఞప్తి మేరకు రైల్వే శాఖ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 07523/07524 నంబర్లతో స్పెషల్ ట్రైన్‌గా నడుస్తున్న ఈ సర్వీస్‌ను, ఇక నుంచి 67301/67302 నంబర్లతో రాజమండ్రి -- కాకినాడ పోర్ట్ మేమూ ఎక్స్‌ప్రెస్‌గా శాశ్వత ప్రాతిపదికన నడపనున్నారు. ఈ మార్పునకు ఆమోదం తెలిపినందుకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు పురందేశ్వరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో రాజమండ్రి, కాకినాడ మధ్య రాకపోకలు సాగించే వేలాది మంది రోజువారీ ప్రయాణికులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. తక్కువ ఛార్జీలతో సౌకర్యవంతమైన, శాశ్వత రైలు సర్వీస్ అందుబాటులోకి రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని పురందేశ్వరి పేర్కొన్నారు.





# ఒక్కో వ్యాధికి ఒక్కో రకం వెల్లుల్లి

ఎన్నో వ్యాధులకు ప్రకృతి ప్రసాదించిన ఔషధంగా భావిస్తోన్న వెల్లుల్లిపై సరికొత్త పరిశోధనలు జరుగుతున్నాయి. వెల్లుల్లిలోని ఎలిసిన్.. అంటువ్యాధులు, శ్వాసకోశ రుగ్మతలపై పనిచేస్తుంది. గంధక ధాతువులు...అధిక రక్తపోటును, కొలెస్ట్రాల్‌నూ తగ్గిస్తాయి. సెలీనియం క్యాన్సర్ కణాలవ్యాప్తిని తగ్గిస్తుంది. ఫ్లేవనాయిడ్లు గుండె ధమనులను కాపాడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు మధుమేహం, వృద్ధాప్యం మీద పనిచేస్తాయని ఇప్పటికే శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే, వెల్లుల్లికి ఉన్న ఈ సహజ రోగ నిరోధక లక్షణాలను నానో టెక్నాలజీతో మరింత ఇనుమడింపజేయవచ్చని అలహాబాద్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు కె.ఎన్.ఉత్తమ్ నిర్ధారించారు. ఆయన ఆధ్వర్యంలో పరిశోధకులు వెల్లుల్లి మొక్కపై టైటానియం డయాక్సైడ్ నానో పార్టికిల్స్‌ను ప్రయోగించారు. ఈ నానో అణువులు వెల్లుల్లిలోని పోషక వ్యవస్థను మరింత బలోపేతం చేశాయి. ఫలితంగా వెల్లుల్లిలో గంధకం, భాస్వరం, క్యాల్షియం, జింక్, ఇనుము ధాతువులు సాధారణం కన్నా ఎక్కువగా ఏర్పడ్డాయి. యాంటీ ఆక్సిడెంట్లు 30 నుంచి 40 శాతం పెరిగాయి. వెల్లుల్లిలోని ఏ ధాతువు ఏ వ్యాధి చికిత్సకు తోడ్పడుతుందో నిర్ధారించుకుని ఆయా రోగాల చికిత్సకు పరిశోధనశాలలో వేర్వేరు వెల్లుల్లి రకాలను రూపొందించి పొలాల్లో సాగు చేయించాలని ఉత్తమ్ బృందం యోచిస్తోంది. ఇలాంటి రకాలకు పేటెంట్లు తీసుకుని రెండేళ్లలో రైతుకు అందించాల నుకుంటున్నామని ఉత్తమ్ చెప్పారు.

# హైబీపీతో గుండెకే కాదు...

## కంటిచూపుకూ ముప్పు! వైద్యుల హెచ్చరిక

**రక్తపోటును తేలిగ్గా తీసుకోవద్దు**

**రెటీనాలోని సున్నితమైన రక్తనాళాలను దెబ్బతీస్తున్న హైపర్‌టెన్షన్**

**బీపీని అదుపులో ఉంచుకోవడమే కళ్లను కాపాడుకోవడానికి మార్గం**





అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) గుండె జబ్బులకు, పక్షపాతానికి దారితీస్తుందని మనందరికీ తెలుసు. అందుకే దానిని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు. అయితే, నియంత్రణలో లేని బీపీ వల్ల కేవలం గుండెకే కాకుండా మన కంటిచూపునకు కూడా తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక రక్తపోటు నేరుగా కంటిలోని రెటీనాపై ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రెటీనా అనేది కంటిలో ఉండే అత్యంత సున్నితమైన కాంతి-గ్రహణ పొర. దీర్ఘకాలం పాటు బీపీ అధికంగా ఉంటే, రెటీనాలోని రక్తనాళాలపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ఫలితంగా ఆ రక్తనాళాలు దెబ్బతినడం, గట్టిపడటం లేదా కుచించుకుపోవడం జరుగుతుంది. ఈ పరిస్థితిని 'హైపర్‌టెన్సివ్ రెటినోపతీ' అని పిలుస్తారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ప్రారంభ దశలో దీని లక్షణాలేవీ బయటకు కనిపించవు. సమస్య ముదిరినప్పుడు దెబ్బతిన్న రక్తనాళాల నుంచి ద్రవాలు లేదా రక్తం లీక్ అవ్వడం మొదలవుతుంది. దీనివల్ల రెటీనాలో వాపు, దృష్టి మసకబారడం, కొన్ని సందర్భాల్లో పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. అంతేకాకుండా, హైపర్‌టెన్షన్ వల్ల దృష్టి నరం (ఆప్టిక్ నర్వ్) దెబ్బతినడం, రెటీనా రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం (బ్లాకేజ్) వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు. ఈ బ్లాకేజ్‌లు ఏర్పడటం అత్యవసర పరిస్థితి అని, వెంటనే చికిత్స తీసుకోకపోతే శాశ్వత అంధత్వం వస్తుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అందుకే 40 ఏళ్లు దాటిన వారు, ఇప్పటికే బీపీతో బాధపడుతున్నవారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి మార్పులు, సరైన మందులతో

# ఆరోగ్యం



# ఒబేసిటీ సమస్య మందులతో పోయేది కాదు: డబ్ల్యూహెచ్‌ఓ

**స్థూలకాయంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా మార్గదర్శకాలు**

**జీఎల్పీ-1 మందులు మాత్రమే సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం**

**మందులతో పాటు ఆహార నియమాలు, వ్యాయామం కూడా ముఖ్యమని సూచన**

ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది మరణాలకు కారణమవుతున్న స్థూలకాయం (ఒబేసిటీ) సమస్యపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఊబకాయం చికిత్సలో వాడుతున్న గ్లూకాగాన్-లైక్ పెప్టైడ్-1 (జీఎల్పీ-1) రకం మందులు సమర్థవంతమైనవే అయినప్పటికీ, కేవలం వాటితోనే ఈ ప్రపంచ ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్కరించలేమని సోమవారం విడుదల చేసిన నివేదికలో స్పష్టం చేసింది. మందులతో పాటు జీవనశైలి మార్పులు కూడా అంతే ముఖ్యమని తేల్చిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. పెద్దవారిలో బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 లేదా అంతకంటే ఎక్కువగా ఉండటాన్ని స్థూలకాయంగా పరిగణిస్తారు. దీని చికిత్స కోసం లిరాగ్లుటైడ్, సెమాగ్లుటైడ్, టిర్జెపటైడ్ వంటి జీఎల్‌పీ-1 మందుల వాడకానికి డబ్ల్యూహెచ్‌ఓ షరతులతో కూడిన సిఫార్సులు చేసింది. ఈ మందులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు బరువు తగ్గడానికి, గుండె, కిడ్నీ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. అయితే, ఈ మందులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ విపరీతంగా పెరగడంతో నకిలీ, నాణ్యతలేని ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయని డబ్ల్యూహెచ్‌ఓ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గదర్శకాలను విడుదల చేసింది. "స్థూలకాయం ఒక దీర్ఘకాలిక వ్యాధి. దీనికి సమగ్రమైన చికిత్స అవసరం. కేవలం మందులతోనే ఈ సమస్యను అధిగమించలేం. అయితే, లక్షలాది మందికి చికిత్సలో జీఎల్పీ-1 మందులు ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడతాయి" అని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తెలిపారు. ఈ మందులు వాడే వ్యక్తులు తప్పనిసరిగా ఆరోగ్యకరమైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం వంటి జీవనశైలి మార్పులను అనుసరించాలని, ఆరోగ్య నిపుణుల పర్యవేక్షణలో ఉండాలని గైడ్‌లైన్స్‌లో స్పష్టం చేశారు. స్థూలకాయం వల్ల గుండె జబ్బులు, టైప్-2 డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. ఈ సమస్యకు పరిష్కార మార్గాలు కనుగొనకపోతే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఏటా 3 ట్రిలియన్ డాలర్ల భారం పడుతుందని అంచనా వేసింది.




# చిన్నప్పటి వైరస్‌తో బ్లాడర్ క్యాన్సర్..

# శరీర రక్షణే శాపమా?


**చిన్నప్పుడు సోకే బీకే వైరస్‌తో బ్లాడర్ క్యాన్సర్ ముప్పు**

**వైరస్‌పై పోరాటంలో మన కణాల డీఎన్‌ఏ దెబ్బతింటున్న వైనం**

**యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ యార్క్ శాస్త్రవేత్తల పరిశోధన**

**వైరస్‌ను ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నివారణకు అవకాశం**

చిన్నతనంలో సర్వసాధారణంగా సోకే ఒక వైరస్, భవిష్యత్తులో బ్లాడర్ క్యాన్సర్‌కు కారణం కావచ్చని యూకే పరిశోధకులు తేల్చారు. ఈ వైరస్‌ను ముందుగా గుర్తించి నియంత్రించగలిగితే, బ్లాడర్ క్యాన్సర్‌ను నివారించేందుకు ఒక కొత్త మార్గం దొరుకుతుందని యూనివర్సిటీ ఆఫ్ యార్క్ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది. ఈ అధ్యయన వివరాలు 'సైన్స్ అడ్వాన్సెస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధన ప్రకారం బాల్యంలో సోకే 'బీకే వైరస్' ఎలాంటి లక్షణాలు చూపించకుండా కిడ్నీలలో నిద్రాణంగా ఉండిపోతుంది. అయితే, ఈ వైరస్‌ను ఎదుర్కొనేందుకు మన శరీరంలోని రక్షణ వ్యవస్థ చేసే పోరాటమే అసలు సమస్యకు కారణమవుతోంది. వైరస్‌పై దాడి చేసేందుకు ఉద్దేశించిన ఎంజైమ్‌లు, పొరపాటున మన శరీర కణాల డీఎన్‌ఏనే దెబ్బతీస్తున్నాయి. ఈ ప్రక్రియను పరిశోధకులు 'ఫ్రెండ్లీ ఫైర్'గా అభివర్ణించారు. ఇలా దెబ్బతిన్న డీఎన్‌ఏ కాలక్రమేణా క్యాన్సర్‌కు దారితీస్తుందని వారు కనుగొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ సైమన్ బేకర్ మాట్లాడుతూ.. "సాధారణంగా సర్వైకల్ క్యాన్సర్ వంటి వాటిలో వైరస్ డీఎన్‌ఏ మన జన్యుపదార్థంతో కలిసిపోయి కణితులు ఏర్పడటానికి కారణమవుతుంది. కానీ, బ్లాడర్ క్యాన్సర్ విషయంలో వైరస్‌పై మన శరీరం జరిపే ప్రతిస్పందనే డీఎన్‌ఏ మార్పులకు, తద్వారా క్యాన్సర్‌కు కారణమవుతున్నట్లు మా పరిశోధనలో తేలింది" అని వివరించారు. వైరస్ సోకిన కణాలతో పాటు వాటి చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణాల డీఎన్‌ఏ కూడా దెబ్బతింటున్నట్లు గుర్తించారు. చాలా ఏళ్ల తర్వాత బ్లాడర్ క్యాన్సర్‌ను గుర్తించే సమయానికి కణితులలో వైరస్ ఆనవాళ్లు ఎందుకు కనిపించవనే దానికి ఇది సమాధానం కావచ్చునని బేకర్ తెలిపారు. ప్రస్తుతం ధూమపానం మానేయడం ద్వారా బ్లాడర్ క్యాన్సర్‌ను నివారించాలని సూచిస్తున్నారు. తాజా పరిశోధన ఫలితాలు బీకే వైరస్‌ను నియంత్రించడం ద్వారా ఈ క్యాన్సర్‌ను నివారించేందుకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయి.



ఎరుపు రంగులో జ్యోతి పూర్వాజ్ స్టన్స్

# ఉస్తాద్, ధురంధర్.. ఊపిరి పోసినట్లే..





శోభితా ధూళి పాల లుక్ హైలైట్

ఉగాది పండుగ సందర్భంగా ఉస్తాద్ భగత్ సింగ్, ధురంధర్: ది రివెంజ్ చిత్రాలు.. థియేటర్స్ లో రిలీజ్ అయిన విషయం తెలిసిందే. అయితే ఆ రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద కొత్త జోష్ తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఫిబ్రవరి నెల అంతా బాక్సాఫీస్ వద్ద నిరాశే మిగిల్చింది. పెద్ద సినిమాలు లేకపోవడం, విడుదలైన చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోవడంతో థియేటర్లలో కలెక్షన్లు వీక్ గా కనిపించాయి.

2026 సంక్రాంతి సందర్భంగా వచ్చిన సినిమాల ఎఫెక్ట్ తగ్గిన తర్వాత, టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద అనుకున్న స్థాయిలో సందడి కనిపించలేదు. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు కొత్త హిట్ కోసం ఎదురుచూస్తూ ఉండగా, మార్చి నెల ప్రారంభం కూడా పెద్దగా ఆశలు రేకెత్తించలేదు. అయితే ఆ పరిస్థితిని ఒక్కసారిగా మార్చేసిన రెండు సినిమాలు ఉస్తాద్ భగత్ సింగ్, ధురంధర్ ది రివెంజ్.ఆ రెండు చిత్రాలు విడుదలైన తొలి రోజు సాలిడ్ వసూళ్లు సాధించాయి.. ముఖ్యంగా ఉస్తాద్ సినిమా తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు రూ.37 కోట్లకు పైగా నెట్ వసూళ్లు సాధించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ధురంధర్ కూడా అన్ని భాషల్లో కలిపి తెలుగు రాష్ట్రాల్లో దాదాపు రూ.10 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టినట్లు సమాచారం. అలా రెండు సినిమాలు కూడా మంచి ఓపెనింగ్స్ అందుకున్నాయని చెప్పాలి.ఇప్పుడు ఆ రెండు సినిమాల విజయంతో ఫిబ్రవరి నెలలో నెలకొన్న బాక్సాఫీస్ నిరుత్సాహం ఒక్కసారిగా తొలగిపోయింది. ప్రేక్షకులు మళ్లీ థియేటర్లకు రావడం ప్రారంభించడంతో ఎగ్జిబిటర్లలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ముఖ్యంగా వీకెండ్ కలెక్షన్లు కూడా భారీగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే అడ్వాన్స్ బుకింగ్స్ ఫుల్ జోష్ లో జరుగుతున్నాయని వినికిడి.అయితే ఉస్తాద్ సినిమా విషయానికొస్తే.. ఇది కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని అర్థమవుతోంది. కథ, యాక్షన్ సన్నివేశాలు, సంగీతం.. సినిమాకు పాజిటివ్ ఎలిమెంట్స్ గా మారినట్లు తెలుస్తోంది. మరోవైపు ధురంధర్ 2 కూడా తన కథనం, ప్రెజెంటేష న్‌తో ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుని దూసుకుపోతోంది.

ఏదేమైనా సంక్రాంతి తర్వాత వచ్చిన గ్యాప్ ను ఆ రెండు సినిమాలు భర్తీ చేయడం విశేషం. సాధారణంగా ఇది పరీక్షల సమయం కాబట్టి.. సినిమాలకు కొంత కష్టమైనదిగా భావిస్తారు. కానీ సరైన కంటెంట్ ఉంటే ఎప్పుడైనా ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే విషయాన్ని ఉస్తాద్, ధురంధర్ ది రివెంజ్ నిరూపించాయి. మొత్తానికి, ఫిబ్రవరి నెలలో ఏర్పడిన నిరాశ పరిస్థితికి ముగింపు పలుకుతూ ఉస్తాద్ భగత్ సింగ్, ధురంధర్ సినిమాలు బాక్సాఫీస్ కు కొత్త ఊపిరి పోశాయని చెప్పాలి. మరి ఆ రెండు సినిమాలు ఎంతటి వసూళ్లు సాధిస్తాయో అంతా వేచి చూడాలి.

## ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్.. కేకేఆర్‌తో మ్యాచ్‌కి స్టార్ ప్లేయర్స్ ఔట్!






ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభంలోనే ముంబై ఇండియన్స్ జట్టుకి బిగ్ షాక్ తగిలింది. రేపు (2026, మార్చి 29న) కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరగనున్న తొలి పోరుకి ముందు ముగ్గురు కీలక ఆటగాళ్లు అందుబాటులో ఉండకపోవచ్చని తెలుస్తోంది. వాంఖెడేలో సీజన్‌ను ఘనంగా ప్రారంభించాలనుకుంటున్న ముంబైకి, ఈ కీలక ఆటగాళ్ల గైర్హాజరీ పెను సవాల్ గా మారింది. బౌలింగ్ అండ్ బ్యాటింగ్ విభాగాల్లో మార్పులు చేసి కేకేఆర్ జట్టును ముంబై ఇండియన్స్ టీమ్ ఎలా ఎదుర్కొంటుందో వేచి చూడాలి.మిచెల్ సాంట్నర్: న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్, ఇటీవలే దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్ ముగిసిన తర్వాత అతను ఇంకా జట్టుతో చేరాల్సి ఉంది. మిడిల్ ఓవర్లలో పరుగులు కంట్రోల్ ఇవ్వడంలో అతను కీలక పాత్ర పోషించనున్నాడు. కాగా టీ20 వరల్డ్ కప్‌లో 8 మ్యాచ్‌ల్లో 140 స్ట్రైక్ రేట్‌తో 120 పరుగులు చేయడమే కాకుండా, బంతితోనూ మెప్పించాడు.విల్ జాక్స్: వ్యక్తిగత కారణాల వల్ల ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్ అందుబాటుపై లేదని తెలుస్తుంది. టీ20 వరల్డ్ కప్‌లో సెమీఫైనల్ వరకు వెళ్లిన ఇంగ్లాండ్ జట్టులో అతను కీలక పాత్ర పోషించాడు. ఇక టీ20 వరల్డ్ కప్ లో ఇంగ్లాండ్ తరపున అద్భుతంగా ఆడి, 9 వికెట్లు తీయడమే కాకుండా 4 సార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులను గెలుచుకున్నాడు.జస్ప్రీత్ బుమ్రా: వాంఖెడే స్టేడియంలో జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు బుమ్రా కూడా హాజరుకాకపోవడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. దీంతో అతడు రేపటి కేకేఆర్ తో జరిగే మ్యాచ్ ఆడేది అనుమానంగా మారింది.

**ప్రత్యామ్నాయ ప్లేయర్స్ ఎవరు?:**

అల్లా ఘజన్ఫర్: సాంట్నర్ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఈ యువ స్పిన్నర్‌ను ఆడించే అవకాశం ఉంది. సాంట్నర్ లాగే ఇతను కూడా బంతితో బ్యాటర్లను నియంత్రణ చేస్తాడు.

షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ : విల్ జాక్స్ స్థానంలో పవర్ హిట్టింగ్ ఆల్‌రౌండర్ రూథర్‌ఫోర్డ్‌ను లోయర్ మిడిల్ ఆర్డర్‌లో ఉపయోగించుకోవచ్చు. ఇతను గతంలో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడాడు.

## ఫస్ట్ మ్యాచ్‌లోనే ఆ హిస్టరీపై కన్నేసిన కోహ్లీ.. జస్ట్ 6,6,6,6,6,6,6,6,6 కొడితే చాలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026కు రంగం సిద్ధమైంది. తొలి మ్యాచ్ లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ క్రమంలో ప్రస్తుతం అందరి చూపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపైనే పడింది. ఈ మ్యాచ్ లో కోహ్లీ ఓ అద్భుతమైన రికార్డ్ సృష్టించే అవకాశం క్లియర్ గా కనిపిస్తుంది. దీంతో విండీస్ దిగ్గజం క్రిస్ గేల్, భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మల సరసన చేరేందుకు కింగ్ సన్నాహాలు రచిస్తున్నాడు.

ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ చరిత్రలోనే మరో అద్భుత రికార్డును సృష్టించేందుకు రెడీ అవుతున్నాడు. ఐపీఎల్ లో 300 సిక్సర్ల మార్కును చేరుకునేందుకి విరాట్ మరో 9 సిక్సర్లు మాత్రమే కొట్టాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ఆడిన 267 మ్యాచ్‌లలో కోహ్లీ మొత్తం 291 సిక్సులు కొట్టాడు. ఒకవేళ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే తొలి మ్యాచ్‌లోనే అతడు ఈ ఘనత సాధిస్తే, ఐపీఎల్‌లో 300 సిక్సర్లు కొట్టిన థర్డ్ బ్యాటర్‌గా చరిత్రలోకి ఎక్కుతాడు.

ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్స్ లిస్టులో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ తొలిస్థానంలో ఉన్నారు. గేల్ కేవలం 142 మ్యాచ్‌లలోనే 357 సిక్సులు కొట్టి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. ఇక టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 2025 సీజన్‌లోనే ఈ 300 సిక్సర్ల మైలురాయిని అందుకున్నాడు. రోహిత్ ప్రస్తుతం 272 మ్యాచ్‌లలో 302 సిక్సర్లతో సెకండ్ ప్లేస్ లో కొనసాగుతున్నాడు. ఇప్పుడు వీరిద్దరి సరసన చేరే ఛాన్స్ విరాట్ కోహ్లీకి ఉంది. ఐపీఎల్ ఫస్ట్ మ్యాచ్ బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరగబోతుంది. కోహ్లీకి ఇది సొంత మైదానం కావడంతో.. ఈ పిచ్ బ్యాటింగ్‌కు స్వర్గధామం, దీంతో కోహ్లీ బ్యాట్ నుంచి పరుగుల వరద పారే ఛాన్స్ కనిపిస్తుంది. ఇప్పటికే ఐపీఎల్ చరిత్రలో అత్యధిక రన్స్ చేసిన ఆటగాడిగా కోహ్లీ చరిత్ర సృష్టించాడు. అతడు 39.54 సగటుతో మొత్తం 8661 రన్స్ సాధించాడు. ఇందులో 8 సెంచరీలు, 63 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కాగా 2026 మెగా వేలానికి ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ కోహ్లీని రూ. 21 కోట్లకు రిటైన్ చేసుకుంది. గత సీజన్లలో అద్భుత ప్రదర్శన చేసిన విరాట్, ఈసారి కూడా అదే జోరును కొనసాగించాలని ఆర్సీబీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈరోజు జరగబోయే కీలక పోరులో కోహ్లీ 300 సిక్సర్ల మార్కును అందుకుంటాడో లేదో చూడాలి.

## మధ్య హోరాహోరీ పోరు.. టాస్ టైమింగ్, మ్యాచ్ ప్రిడిక్షన్ ఇదే!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్ ఈరోజు ఘనంగా ప్రారంభం కాబోతుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. గత సీజన్‌లో తొలిసారి టైటిల్ గెలిచిన ఆర్సీబీ ఈసారి వరుసగా రెండో టైటిల్ సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. మరోవైపు గత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయిన సన్‌రైజర్స్ ఈసారి బలంగా పునరాగమనం చేయాలని చూస్తోంది.

**ఆర్సీబీ బలాలు:**

రజత్ పాటిదార్ నాయకత్వంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు బరిలోకి దిగబోతుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు జట్టులోని కీలక ఆటగాళ్లు గాయాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పేస్ బౌలర్లు జోష్ హేజిల్‌వుడ్, నువాన్ తుషార తొలి మ్యాచ్‌కు అందుబాటులో లేరు. అలాగే యశ్ దయాల్ మొత్తం సీజన్‌కు దూరమయ్యాడు. దీంతో బౌలింగ్ బాధ్యతలు భువనేశ్వర్ కుమార్, జాకబ్ డఫీ, మంగేష్ యాదవ్, రసిక్ సలామ్ మోయనున్నారు. బ్యాటింగ్ విభాగంలో విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, దేవదత్ పడిక్కల్, టిమ్ డేవిడ్ లాంటి ఆటగాళ్లు కీలకం కానున్నారు. వికెట్ కీపింగ్ బాధ్యతలను జితేష్ శర్మ నిర్వహించనున్నాడు. అలాగే రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా వంటి ఆల్‌రౌండర్లు చివరి ఓవర్లలో వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం కలిగి ఉన్నారు.

**సన్‌రైజర్స్ బలాలు:**

సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే.. జట్టు ప్రధాన ఆటగాడు ప్యాట్ కమిన్స్ తొలి కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దీంతో ఇషాన్ కిషన్ తాత్కాలిక నాయకత్వ బాధ్యతలు చేపట్టనున్నాడు. బ్యాటింగ్‌లో

అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హైన్రిచ్ క్లాసెన్ వంటి ఆటగాళ్లు టాప్ ఆర్డర్‌ను బలంగా నిలబెడతారు. మిడిల్ లో నితీష్ కుమార్ రెడ్డి, లియామ్ లివింగ్‌స్టోన్ లాంటి ప్లేయర్స్ జట్టుకు అదనపు బలంగా మారనున్నారు. ఇక బౌలింగ్ విభాగంలో హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్, బ్రైడన్ కార్స్ ఉన్నప్పటికీ, ప్యాట్ కమిన్స్ లేకపోవడం జట్టు కొంత బలహీనంగా కనిపిస్తుంది.

**ఈ మ్యాచ్ సాయంత్రం 7: 30 నిమిషాలకు ప్రారంభం కానుంది. టాస్ సాయంత్రం 7 గంటలకి పడనుంది.**

**ఈ మ్యాచ్ ఎక్కడ జరుగుతుంది?:**

ఆర్సీబీ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్ మధ్య మ్యాచ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరుగుతుంది.

**ఎవరు గెలుస్తారు?:**

బెంగళూరులో ఎస్ఆర్‌హెచ్‌పై గెలవడానికి ఆర్సీబీ హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. హోమ్ గ్రౌండ్ ప్రయోజనం, బలమైన బ్యాటింగ్ లైనప్, ప్రస్తుత ఛాంపియన్‌గా ఉన్న ఆత్మవిశ్వాసం కారణంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. అయితే, SRH బ్యాటింగ్ లైనప్ గనుక క్లిక్ అయితే చిన్నస్వామి స్టేడియంలో పరుగుల వరద పారడం ఖాయం.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776